18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
శుక్రవారం | 04 అక్టోబర్ 2024 | పేజీలు 10

### సకాలంలో అసైన్డ్ ల్యాండ్స్ ఫ్రీ హోల్డ్ పరిశీలన

# ప్రక్రియను పూర్తి చేయాలి

### బదిలీ అయిన ఉద్యోగులు వెంటనే జాయిన్ కావాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**

అనంతపురం మేజర్ న్యూస్:



అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి గురువారం ఫ్రీహోల్డ్ చేయబడిన మరియు రిజిస్టర్ చేయబడిన భూములపై సమగ్ర వివరణాత్మక విచారణ, రెవెన్యూ (భూములు) శాఖ 22-ఎ నుండి ఫ్రీహోల్డ్/తొలగించబడిన భూముల రీ-వెరిఫికేషన్ ప్రక్రియ,"ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్ తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్, డిఆర్ఓ, ఆర్డిఓ, తహసిల్దార్, డివిజనల్ సర్వేయర్లు, జిల్లా రిజిస్టర్, ఎలక్షన్ సెల్ సిబ్బంది, ల్యాండ్ సెక్షన్

మిగతా 3లో

### పైసలు ఇస్తే కానీ ఫైలు కదపని జూనియర్ అసిస్టెంట్

### అవినీతి అధికారిపై

# చర్యలు తీసుకోరా!?



గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :

ఫైలు కదలాలంటే పైసలు పెట్టాల్సిందే : జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న ఇతను 2015 వ సంవత్సరం నుంచి గుంతకల్లులో జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్నాడు. అప్పుడు కూడా ప్రభుత్వం నుంచి వచ్చినటు వంటి రుణాలు మంజూరు చేసేందుకు గాను అప్పటి నాయకులు మరియు అనేకమంది వ్యక్తుల దగ్గర కూడా పైసలు తీసుకొని రుణాలు చేసినట్లు అనేక ఆరోపణలు గతంలో వచ్చాయి. ఇక్కడ ఎక్కువ కాలం పని చేయడంతో అతన్ని గతంలోనే విడపనకల్లుకు బదిలీ చేశారు.

"ప్రజల కోసం పనులు చేస్తూ కేవలం ప్రభుత్వం ఇచ్చే జీతం తోనే పనులు చేస్తున్న కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులను చూసి ఉంటాం. కానీ ప్రభుత్వం నుంచి వచ్చే జీతానికి రెట్టింపు గానే పైసలు తీసుకుంటూ అవినీతికి తెర లేపుతూ పనులు చేస్తున్న కొందరు ఉద్యోగులను ప్రస్తుతం చూడాల్సి వస్తుంది. ఆ అవినీతికి చెందిన వ్యక్తిగానే గుంతకల్ మండలంలోని ఎంపీడీవో కార్యాల యంలో పని చేసిన జూనియర్ అసిస్టెంట్ షేక్షావలి అని చెప్పవచ్చు. వివరాల్లోకి వెళ్తే.."

- తోటి ఉద్యోగులు, చిన్న స్థాయి సిబ్బంది, నాయకులు అని తేడా లేకుండా పైసా వసూల్
- గుంతకల్లులోనే తిష్ట వేయాలని ప్రయత్నాలు చేసినా అంతా వృథా
- వందల నుంచి వేల రూపాయల దాకా కాసులు తీసుకుంటూ పనులు చేస్తున్నట్లు దండిగా ఆరోపణలు
- అవినీతి ఆరోపణలతో విడపనకల్లుకు బదిలీ

మిగతా 4లో



### వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక

# లక్ష్యాన్ని సాధించాలి..

**జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**

పుట్టపర్తి మేజర్ న్యూస్: స్వర్ణాంధ్ర-2047 విజన్‌కు సంబంధించి జిల్లా,మండల కార్యాచరణ ప్రణాళికలు రూపకల్పనకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో గురువారం సాయంత్రం జిల్లా అధికారులతో, స్వర్ణాంధ్ర-2047, వందరోజుల ప్రణాళికలతో పాటు వివిధ అంశాలపై సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, సిపిఓ విజయ్ కుమార్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ100 రోజుల కార్యాచరణ

మిగతా 02

### బాల త్రిపుర సుందరిగా

# దర్శనమిచ్చిన సత్య చౌడేశ్వరి దేవి

అనంతపురం విద్య మేజర్ న్యూస్



అనంతపురం నరసనాయని కుంట గ్రామంలో వెలసిన సత్య చౌడేశ్వరి దేవి దేవి శరన్నవ రాత్రుల్లో భాగంగా గురువారం భక్తులకు బాలా త్రిపుర సుందరిగా దర్శన భాగ్యం కల్పించారు. భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతున్న అమ్మవారిని గ్రామ ప్రజలు దర్శించుకుని అమ్మవారి కృపనకు పాత్రులు అయ్యారు. నయన మనోహర అలంకరణ అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ గావించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

### సహజవాయువు సరఫరా వల్ల

# పర్యావరణ పరిరక్షణ సాధ్యం

**ఆర్.జె.రత్నాకర్**

పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్:

జిల్లా మొదటిసారిగా సహజవాయువు సరఫరా యూనిట్ ను ఏర్పాటు చేయడం శుభపరిణామమని సత్య సాయి మేనేజింగ్ ట్రస్టీ ఆర్ జె రత్నాకర్ పేర్కొన్నారు. గురువారం పట్టణ సమీపంలోని మామిళ్ళకుంట క్రాస్ లో సెంట్లు స్థలంలో ఏర్పాటుచేసిన నేచురల్ గ్యాస్ నిల్వ కేంద్రాన్ని రత్నాకర్ ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రముఖ గ్యాస్ పంపిణీ ఏజీ అండ్ పి ప్రదమ్ సమస్త నిర్వాహకులతో పాటు ముఖ్య అతిథులుగా జిల్లా ఎస్పీ వి. రత్న పాల్గొన్నారు. వేసుకో ఈ సందర్భంగా ప్రథమ్ సంస్థ యూనిట్ రీజినల్ హెడ్ చిరాగ్ పటేల్ మాట్లాడుతూ పర్యావరణ అనుకూల వ్యవస్థపై ప్రపంచం అధికంగా దృష్టి పెడుతున్న నేపథ్యంలో పర్యావరణ అనుకూల పద్ధతులను అవలంబించాల్సి వస్తుందన్నారు. దాదాపు 22 కోట్లు





పెట్టుబడితో 24 కిలోమీటర్ల పరిధిలో సమగ్ర పైప్ లైన్ నెట్వర్క్ ను ఏర్పాటు చేసి గృహాలకు గ్యాస్ సరఫరాతో పాటు టూ వీలర్ నుంచి నాలుగు చక్రాల వాహనాలకు గ్యాస్ అందించి పర్యావరణ పరిరక్షణకు దోహదపడే విధంగా సంస్థ ముందుకెళుతుందన్నారు. రత్నాకర్ మాట్లాడుతూ మానవాళికి విభిన్న ప్రయోజనాలు కలిగించే సహజవాయువు వినియోగంలోకి తీసుకువచ్చిన ప్రథమ్ సంస్థ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమం లో సంస్థ మేనేజింగ్ బృందం చిరదీప్ దత్త, సుశీల్ జాద్ తదితరులు పాల్గొన్నారు.

### పెన్నహోబిలం క్షేత్రంలో

# దేవి నవరాత్రి ఉత్సవాలు

**ఆదిలక్ష్మి రూపంలో కొలువుదీరిన ఉద్భవలక్ష్మి అమ్మవారు**

ఉరవకొండ మేజర్ న్యూస్:



శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం పెన్నహోబిలంలో వెలసిన శ్రీ ఉద్భవలక్ష్మి అమ్మవారు దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులకు ఆదిలక్ష్మి రూపంలో దర్శనమిచ్చారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి సాకే రమేష్ బాబు ఆదే శాల మేరకు, ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు ఉద్భవలక్ష్మి అమ్మవారిని ఆదిలక్ష్మి అలంకారంలో కొలువు దీర్చారు. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి గురువారం వేకువ జామునే అర్చకులు అమ్మవారిని పట్టు వస్త్రాలు, సుగంధ పుష్పాలతో అందంగా అలంకరించి ఆదిలక్ష్మి రూపంలో కొలువు దీర్చారు. అనంతరం భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థప్రసాదాలను

మిగతా 2లో

### వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక

# లక్ష్యాన్ని సాధించాలి..

▸▸ మొదటి పేజీ తరువాయి

ప్రణాళిక లక్ష్యాన్ని అక్టోబర్ 30 నాటికి సాధించాలని పేర్కొన్నారు.జిల్లా కార్యాచరణ ప్రణాళిక రూపకల్పనలో చేర్చాల్సిన ప్రధాన అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. తొలుత మండల, మున్సిపల్ స్థాయిలో యాక్షన్ ప్లాన్ అక్టోబర్ 30 నాటికి రూపొందించాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు వివిధ శాఖల అధికారులు సమన్వయం చేసుకుని పనిచేయాలని కలెక్టర్ సూచించారు. రానున్న ఐదేళ్ళ కాలంలో 2024-25 నుంచి 2028-29 వరకూ విజన్ ప్లాన్ కు నివేదిక సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో ప్రతీ శాఖ స్వర్ణాంధ్ర-2047 విజన్ లక్ష్య సాధనలో కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాల్లో, పరిశ్రమలు, మానవ వనరులు, వైద్య, విద్యా విధానం, నైపుణ్య అభివృద్ధి వంటి అంశాలపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. జిల్లా సహకార శాఖ, పీసీబీ, రెవెన్యూ, మైనారిటీ, గృహ నిర్మాణ,సాంఘిక సంక్షేమం మరియు గిరిజన సంక్షేమ శాఖలు 100 రోజుల యాక్షన్ ప్లాన్ జీరోగా ఉండకూడదన్నారు. వ్యవసాయశాఖలో మొత్తం 8 పనులు ఉండగా4 పనులు పూర్తయ్యాయని,పెండింగ్ లో ఉన్న పనులు వేగవంతం చేయాలన్నారు.జిల్లా పరిశ్రమల శాఖ, జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ నిరుద్యోగ యువతకు వివిధ శిక్షణ కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని ఆదేశించారు,

ఏడాదికి 15 శాతం వృద్ధి సాధించే దిశగా జిల్లా ప్రణాళిక సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా 2047 నాటికి వికసిత్ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా సమర్ధవంతమైన ప్రణాళికతో అధికారులు పని చేయాలన్నారు ప్రాథమిక రంగాల్లో అభివృద్ధికి 100 రోజులు, సంవత్సర ప్రణాళికలను తయారు చేయాలన్నారు. మడకశిర నియోజకవర్గంలో కే. గుండుమలలో ముఖ్యమంత్రి పర్యటనలో ఇచ్చిన హామీలపై నివేదికలు సిద్ధం చేసి ఆయా శాఖల అధికారులు తయారు చేసిన ప్రతిపాదనలు త్వరితగతిన పంపాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సుబ్బారావు, ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్, సెరికల్చర్ అధికారి పద్మావతమ్మ, వసతి గృహ సంక్షేమ అధికారులు శివరంగ ప్రసాద్, మోహన్ రావు, హౌసింగ్ పీడీ వెంకటనారాయణ, ఆర్డబ్ల్యూసీ అధికారి మల్లికార్జున ప్ప, డిఎంహెచ్వో మంజుల వాణి, ఐ సి డి ఎస్ పి డి నాగమల్లేశ్వరి, డి ఆర్ డి ఏ పి డి నరసయ్య, పరిశ్రమల శాఖ జీఎం చాంద్ బాషా, ఏపీఐఐసీ నీ సహాని, ఏపీఎంఐపీ పిడి సుదర్శన్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా శరన్నవ రాత్రులు



**పామిడి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కన్యకాపరమేశ్వరి ఆలయం, అంభా భవాని ఆలయం, ఒడ్డుగట్టు సుంకులమ్మ ఆలయాలలో దేవి శరన్నవ రాత్రులు గురువారం ప్రారంభమయ్యాయి. మొదటి రోజు కన్యకా పరమేశ్వరి అమ్మవారు రాజరాజేశ్వరి అలంకరణలో, అంభా భవాణి అమ్మవారు బాల త్రిపుర సుందరీదేవి అలంకరణలో భక్తులకు దర్శన మిచ్చారు. నవరాత్రులను పురస్కరించుకొని మహిళలు అమ్మవా ర్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచి పెట్టారు.

## బదిలీ అధికారులకు ఘన సత్కారం



**పామిడి, మేజర్ న్యూస్ :** మండలం లో విధులు నిర్వహిస్తూ ఇతర ప్రాంతాలకు బదిలీ అయిన ఎంపీడీఓ ప్రభాకర్, ఈఓఆర్డీ శశికళ, ఈఓ చంద్రశేఖర్లను గ్రామ సచివాలయ ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీడీఓ ప్రభాకర్, ఈఓఆర్డీ శశికళ, ఈఓ చంద్రశేఖర్లకు పూలమాలలు వేసి శాలువాలు కప్పి సన్మానించారు. దాదాపు ఏడాదిగా గ్రామ సచివాల యాల ఉద్యోగులకు జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతుండడంతో ఎం పీడీఓ ప్రభాకర్ ప్రత్యేక చొరవతో జీతాలు వచ్చేలా చేసినందుకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు లాభసాటి వ్యవసాయంపై దృష్టి సారించాలి

### రాకెట్లలో రాయితీ పప్పు శనగ విత్తన పంపిణీ రిజిస్ట్రేషన్



**ఉరవకొండ మేజర్ న్యూస్ :** రైతులు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించే లాభసాటి వ్యవసాయంపై తమ దృష్టి సారించాలని మండల వ్యవసాయ అధికారి శుభకర్ తెలిపారు. మండల పరిధిలోని ఆమిద్యాల, మోపిడి వ్యవసాయ పొలాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రస్తుత పంటలలో సస్యరక్షణ చర్యలు ఏ విధంగా తీసుకోవాలో రైతులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా ఈ పంట నమోదు లో ఏవైనా పంటల వివరాల్లో దొర్లిన తప్పులను సరిదిద్దేందుకు వై. రాంపురం పొలాల్లో ముగిసిన ఈ పంట నమోదును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రాకెట్లలో రాయితీ పప్పు శనగ విత్తన రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని ఏవో శుభకర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ పప్పు శనగ పూర్తి ధర రూ 9400 నిర్ణయించగా, 25 శాతం రాయితీ పోను రైతు వాటా రూ 7050 మాత్రమే ప్రభుత్వానికి చెల్లించాలని రైతులకు సూచించారు. రాయితీ విత్తనం అవసరమైన రైతులు స్థానిక రైతు సేవా కేంద్రంలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది మీనాక్షి, పరిమళ, నీలిమ, రామ్మూర్తి,గ్రామ రైతులు పాల్గొన్నారు.



## కూడేరు ఎంఈఓగా ఎండి గౌస్

**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండల విద్యాశాఖ అధికారిగా ఎండి గౌస్ ఇన్చార్జ్ బాధ్యతలు గురువారం స్వీకరించారు



## నూతన డిపిఓకు శుభాకాంక్షలు తెలిపిన పంచాయతీ కార్యదర్శుల సమాఖ్య నాయకులు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లా నూతన పంచాయతీ అధికారిగా (డిపిఓ)గా గురువారం బాధ్యతలు చేపట్టిన నాగరాజు నాయుడు కు పంచాయతీ కార్యదర్శుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు వర్ల శంకర్, జిల్లా అధ్యక్షులు మురళి, మల్లికార్జున, హిదయతుల్లా, మహమ్మద్ రఫీ, అశోక్, శ్రీనివాస్, అరుణ్, నరేంద్ర తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసే శుభాకాంక్షలు తెలిపారు. పంచాయతీల అభివృద్ధి కోసం డిపిఓ సహకారంతో కృషి చేస్తామని కార్యదర్శులు తెలియజేశారు.

## బుదిగుమ్మ పద్మావతి ఆలయంలో స్వర్ణ మహాలక్ష్మి అలంకారంలో అమ్మవారు



**బెలుగుప్ప మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రామసాగరం గ్రామ సమీపంలో ఉన్నబుదిగుమ్మ శ్రీ పద్మావతి వెంకటరమణ స్వామి ఆలయంలో శ్రీ స్వర్ణ మహాలక్ష్మి అలంకారంలో దర్శనమిచ్చారు దేవి శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు పద్మావతి అమ్మవారకి అర్చకులు వాసుదేవ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు అమ్మవారు మూల మూర్తికి పంచామృతాభిషేకం నిర్వహించి పట్టు వస్త్రాలతో సుగంధ పరిమాళలతో అందంగా అలంకరించి అనంతరం శ్రీ స్వర్ణ మహాలక్ష్మి అలంకరణంలో ఉన్న పద్మావతి అమ్మవారిని భక్తులకు దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు గురువారం పూజా కార్యక్రమాలు చేయించిన వారు గోవిందరెడ్డి, మాణిక్యమ్మ (రామసాగ్రం)కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలోఅధికసంఖ్యలో భక్తులపాల్గొని పద్మావతిఅమ్మవారిని దర్శించుకున్నారు.

## డెంగ్యూ జ్వరంతో బాలుడు మృతి



**తాడిపత్రి మేజర్ న్యూస్ :** తాడిపత్రి మండల పరిధిలోని చుక్కలూరు గ్రామంలో లక్ష్మీనారాయణ, సౌజన్య దంపతుల కుమారుడు రేవంత్ కుమార్(2) గురువారం తెల్లవారు జామున మరణించాడు. మూడు రోజులుగా డెంగ్యూ బారినపడి అనంతపురంలోఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయిస్తున్నట్లు తెలిపారు. అయితే గురువారం తెల్లవారుజామున జ్వరం తీవ్రత పెరగడంతో పరిస్థితి విషమించి మరణించినట్లు బంధువులు తెలిపారు. రేవంత్ కుమార్ మరణంతో తల్లిదండ్రులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. గ్రామంలో చిన్న పిల్లలపై డెంగ్యూ ప్రభావం ఎక్కువ చూపుతున్నట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.



## ఎంపీపీ చంద్రశేఖర్ మృతి..

### నివాళులు అర్పించిన బి కే పార్థసారథి

**రొద్దం, మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రొద్దం మండలం ఎంపీపీ చంద్రశేఖర్ అనారోగ్యంతో చికిత్స పొందుతూ మరణించగా విషయం తెలుసుకున్న హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి కే పార్థసారథి ఇంటి వద్దకు చేరుకొని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, నరసింహులు, జీవీపీ నాయుడు, నరహరి, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమ వసూళ్లలో డీఈఓ ఏపీసి ఇద్దరూ ఇద్దరే..

### సెక్టోరియల్ పోస్టులకు అక్రమ వసూళ్లు...


### ఎస్సీ ఎస్టీ రైట్స్ ప్రొటెక్షన్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షులు మీడుగుల రామాంజనేయులు ఆరోపణ



**అనంతపురం మేజర్ న్యూస్:** జిల్లా విద్యాశాఖ అధికారి వరలక్ష్మి సమగ్ర శిక్ష ఏపీసి నాగరాజు అక్రమ వసూళ్లకు పాల్పడడంలో ఇద్దరు ఇద్దరేనని.. సెక్టోరియల్ పోస్టుల భర్తీకి అక్రమ వసూళ్లు చేశారని ఎస్సీ ఎస్టీ రైట్స్ ప్రొటెక్షన్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు మీడుగుల రామాంజనేయులు ఆరోపించారు. వీళ్ళిద్దరూ పైకి విభేదాలు ఉన్నట్లుగా నటిస్తూ అక్రమ ఆదాయం కోసం లోలోపల కలిసికట్టుగా పనిచేయడం సిగ్గుచేటు అన్నారు. స్కూల్ అసిస్టెంట్ స్పెషల్ ఎడ్యుకేషన్ ప్రోమోషన్లో ఏడి నాగరాజు ఇన్చార్జిఒగా ఉన్న సమయంలో ఒక్కొక్కరి నుంచి లక్ష రూపాయలు దాకా వసూలు చేసి అవినీతికి పాల్పడ్డారన్నారు. డిసీఈబి అవినీతిలో ఏపీసి నాగరాజు విచారించాలని డిమాండ్ చేశారు. తీవ్రమైన అవకతవకలకు పాల్పడుతున్న డిఈవో, ఏపీసి నాగరాజు పై చర్యలు తీసుకోవాలని, అనర్హులకు అవకాశం కల్పిస్తూ ప్రస్తుతం నిర్వహించిన ఇంటర్వ్యూలను రద్దు చేయాలని రామాంజనేయులు డిమాండ్ చేశారు.

## పెన్నహెూబిలం క్షేత్రంలో దేవి నవరాత్రి ఉత్సవాలు

▸▸ మొదటి పేజీ తరువాయి



పంపిణీ చేశారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి సాకే రమేష్ బాబు మాట్లాడుతూ విజయదశమి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరిం చుకొని యావన్మంది భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. దేవి నవరాత్రుల సందర్భంగా ఉద్భవలక్ష్మి అమ్మవారు పెన్నహెూబిలం క్షేత్రంలో రోజు ఒక రూపంలో భక్తులకు దర్శనం ఇస్తారని, యావన్మంది భక్తులు అమ్మవారి దివ్య మంగళ స్వరూపాన్ని దర్శించుకుని, ఉద్భవలక్ష్మి అమ్మవారి ఆశీర్వచనం స్వీకరించాలని ఆలయ అధికారి ఆకాంక్షించారు.





# బదిలీపై వెళ్తున్న ఎంపీడీఓ, పిఆర్ ఇంజనీర్‌కు సన్మానం

బెలుగుప్ప మేజర్‌న్యూస్ : సాధారణ బదిలీపై ఎంపీడీవో రామచంద్ర, పంచాయతీరాజ్ ఏఈ సుధాకర్ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు మేరకు బదిలీ అయ్యారు ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, మండల టిడిపి నాయకులు కన్వీనర్ ప్రసాద్, జిల్లా కార్యదర్శి మల్లికార్జున, రాధాకృష్ణ, దుద్దేకుంట తిమ్మప్ప సన్మానించి వీడ్కోలు పలికారు ఈ వీడ్కోలు సమావేశంలో అధికారులు నాయకులు మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగి బదిలీ సాధారణం కాబట్టి ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఈ ప్రాంతం నుండి బదిలీ అవుతున్నామని ఇప్పటివరకు ఈ మండలంలో నా ఉద్యోగ నిర్వహణలో నాకు సహాయ సహకారాలు అందించిన ఎంపీడీవో కార్యాలయ సిబ్బందికి, ఇతర ప్రభుత్వ కార్యాలయ సిబ్బందికి, గ్రామ ప్రజలకు, ప్రజాప్రతినిధులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు ఎంపీడీవో రామచంద్ర కళ్యాణదుర్గంకు, పీఆర్ఏఈ సుధాకర్ డి హీరేహాల్ కు బదిలీపై వెళ్లారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏవో దామోదర్ జూనియర్ అసిస్టెంట్ రోజా సచివాలయ ఇంజనీర్లు వర్క్ ఇన్స్పెక్టర్ రంగన్న కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బెలుగుప్ప మండలానికి నూతన హౌసింగ్ ఏఈ గోపీచంద్ నాయక్



బెలుగుప్ప మేజర్ న్యూస్: సాధారణ బదిలీల లో భాగంగా బెలుగుప్ప మండలానికి కొత్త హౌసింగ్ ఏఈగా గోపీచంద్ నాయక్ గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు ఇక్కడ పనిచేస్తున్న ఏ ఈ శివారెడ్డి అనంతపురంకి బదిలీపై వెళ్లారని తెలిపారు అనంతరం నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఏ ఈ మాట్లాడుతూ హౌసింగ్ లబ్ధిదారులకు అందుబాటులో ఉండి సిమెంటు, బిల్లులు సకాలంలో అందేటట్టు చర్యలు తీసుకుంటానని, ఇల్లు నిర్మాణాలను వేగవంతం చేస్తానని, హౌసింగ్ లబ్ధిదారులకు అందుబాటులో ఉంటానని తెలిపారు.

# హిందూపురం పరిధిలోని మద్యం దుకాణాలకు టెండర్ వివరాలు



హిందూపురం మేజర్ న్యూస్: అనంతపురం శ్రీ సత్య సాయి జిల్లాల ప్రోహిబిషన్, ఎక్సైజ్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హిందూపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల మద్యం దుకాణాల వివరాలను ఇన్స్పెక్టర్ లక్ష్మీ దుర్గయ్య ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో మొత్తం నాలుగు మండలాలు గలవు. హిందూపురం, లేపాక్షి, చిలమత్తూరు, పరిగి మొదలగు మండలాలు గలవు. హిందూపూర్ ఆర్బన్ మద్యం దుకాణాలు -06, రూరల్ నందు -01, లేపాక్షి నందు -01, చిలమత్తూరు నందు -01, పరిగి నందు -02 మద్యం దుకాణాలు మొత్తం -11 మద్యం దుకాణాలు గలవు. సదరు మద్యందుకాణాలు 2011 జనాభ లెక్కల ప్రకారం తీసుకొవడమైనది. హిందూపూర్ ఆర్బన్, రూరల్, చిలమత్తూరు, పరిగి నందు గల మద్యం దుకాణాలు :65/- లక్షలు గాను లేపాక్షి మద్యం దుకాణం ?:55/-లక్షలు రూపాయలు గాను ప్రభుత్వం నిర్ణయఇంచడమైనది. అదేవిధంగా హిందూపూరం స్టేషన్ నందు మూడు టెండర్ బాక్సులు ఏర్పాటు చేయడమైనది. టెండర్ సమాచారం 01.10.2024 నుండి 09.10.2024 సాయంత్రం 05:00 గంటల వరకు మద్యందుకాణాలకు దరఖాస్తులు తీసుకోబడును. 10.10.2024 రోజున దరఖాస్తుల పరిశీలన, 11.10.2024 రోజున ఉదయం 08:00 గంటలకు, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో శ్రీ సత్య సయి జిల్లా పుట్టపర్తిలో సాయి ఆరామం ఫంక్షన్ హాల్ నందు లక్కీ డ్రిప్ ద్వారా మద్యం దుకాణాలు కేటాయించబడతాయని ఆయన తెలియజేశారు.

# టిడిపి నాయకుని కుటుంబానికి పరామర్శ



నల్లమాడ, మేజర్ న్యూస్ : నల్లమాడ సీనియర్ టిడిపి నాయ కులు జెసిపి చెన్నారెడ్డి తండ్రి మారాల రామిరెడ్డి (80) గురు వారం ఉదయం 11 గంటలకు మరణించారు. ఈ విషయం తెలుసు కున్న నల్లమాడ టిడిపి నాయకులు రామిరెడ్డి మృత దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మారాల కుటుం బాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ సంతాపాన్ని వ్యక్తం చేశారు. నివాళు లర్పించిన వారిలో మండల కన్వీనర్ మైలే శంకర్, డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, మైలే రామచంద్ర, కొండ్రెడ్డి బయారెడ్డి, కె మంజునాథ్ రెడ్డి, డైరెక్టర్ ఎన్ నరసిం హులు, టి. రెడ్డి,డి హనుమంత్ రెడ్డి,ఎం రవికుమార్, ఎం నరసింహులు, జి చంద్రారెడ్డి, రవీందర్ నాయక్, వై శ్రీనివాసు లు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కమ్మూరు సచివాలయం రైతు సేవా కేంద్రం శిలాఫలకాలు ధ్వంసం..



## కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్న సీఐ ప్రవీణ్ కుమార్.

కూడేరు మేజర్ న్యూస్: కోడేరు మండలం కమ్మూరు గ్రామపంచాయతీ వైయస్సార్ రైతు భరోసా కేంద్రం యొక్క శిలాఫలకాలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు గ్రామ సచివాలయ సిబ్బంది మండల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించడం జరిగినది

# సమగ్ర శిక్ష ఉద్యోగుల వేతనాలు చెల్లించాలి : ఆపస్




అనంతపురం విద్య మేజర్ న్యూస్ : సమగ్ర శిక్షలో పనిచేస్తున్న సిఆర్పిలు, డేటా ఆపరేటర్స్, మెసెంజర్స్ ఎంఐఎస్ కోఆర్డినేటర్స్,పార్ట్ టైం ఇన్స్ట్రక్చర్స్ మరియు కేజీబీవీ లలో పని చేస్తున్న టీచింగ్ నాన్ టీచింగ్ ఉద్యోగులకు రాష్ట్రవ్యాప్తంగా రెండు నెలలుగా జీతాలు అందక ఆర్థికంగా కుటుంబ పోషణకు ఇబ్బంది పడుతున్న కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులకు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని మరియు ఈనెల దసరా పండుగ సందర్భంగా అనంతపురం జిల్లాలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు రెండు నెలల జీతాలు చెల్లించాలని ఆపస్ నాయకులు కోరారు. అదే విధంగా ఒకటి, రెండో తేదీలలో జీతాలు పడే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం(ఆపస్ )అనంతపురం జిల్లా అధ్యక్షురాలు కళ్యాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రిస్వామి ప్రభుత్వాన్ని కోరారు.

# మున్సిపల్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా మున్సిపల్ యూనియన్ సంఘం సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా కమిటీ సమావేశం గురువారం సిపిఎం కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి మున్సిపల్ యూనియన్ సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి నాగభూషణం ఉమామహేశ్వరరావు పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కార్మికుల స్థానిక సమస్యలైన పనిముట్లు ఇవ్వటం లేదని ,వాహనాలు, రిపేరు చేయడం లేదని, మున్సిపల్ కార్మికులు ప్రమాదమైన పనులు చేసేటప్పుడు రక్షణ పరికరాలు ఇవ్వడం లేదని దహన సంస్కరణ మట్టి ఖర్చులకు గాను 25 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఒక కార్మికుడు సాధారణంగా చనిపోతే ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, రిటైర్మెంట్ వారికి 75 వేల రూపాయలు ఇవ్వాలని, ఈ విధంగా పలు విషయాలను చర్చించారు. అలాగే స్థానిక సమస్యల పైన ఈనెల అక్టోబర్ 15 నుంచి నవంబర్ 15 వరకు పోరాటాలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ప్రధాన కార్యదర్శి ఈఎస్ వెంకటేష్, జిల్లా మున్సిపల్ వర్కర్స్ ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షులు వెంకటేష్, మున్సిపల్ వర్కర్స్ జిల్లా కమిటీ సభ్యులు మున్సిపల్ వర్కర్స్ నాయకులు జగదీష్, మల్లికార్జున, తిరుపాలు, వెంకటేష్, బాబు, నాగార్జున, నరసింహులు పాల్గొన్నారు.



# సకాలంలో అసైన్డ్ ల్యాండ్స్ ఫ్రీ హోల్డ్ పరిశీలన ప్రక్రియను పూర్తి చేయాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

సిబ్బందితో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 34.485.89 ఎకరాల భూమికి సంబంధించి అక్టోబర్ 5వ తేదీలోపు అసైన్ ల్యాండ్స్ ఫ్రీ హోల్డ్ పరిశీలన ప్రక్రియను పూర్తిచేసి సంబంధించిన రిపోర్టులను పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఫ్రీ హోల్డ్ అయి ల్యాండ్ రిజిస్ట్రేషన్స్ జరిగిన 178.73 ఎకరాల భూమికి సంబంధించి పునఃపరిశీలన ప్రక్రియ ఇప్పటివరకు పూర్తయిందని తెలిపారు. జిల్లాలో పునఃపరిశీలన ప్రక్రియను సకాలంలో పూర్తిచేయాలని, ఏదైనా కారణాలు, ఇబ్బందులు ఉంటే తెలపాలని సూచించారు. కుందుర్పి, పామిడి మండలాలు ఈ ప్రక్రియలో చాలా వెనకబడి ఉన్నాయని పేర్కొన్నారు. అసైన్ ల్యాండ్స్ ఫ్రీ హోల్డ్ పరిశీలన ప్రక్రియను మొదటి ప్రాధాన్యతగా చూడాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్ ) కు సంబంధించి కలెక్టరేట్, ప్రతి ఆర్డీఓ కార్యాలయం, తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజలకు అవసరమైన 100 ముఖ్యమైన సేవలకు సంబంధించిన బోర్డులను ప్రదర్శించాలన్నారు. అలాగే నగరపాలక సంస్థ కార్పొరేషన్ కార్యాలయంలో, మున్సిపాలిటీ కార్యాలయాలలో ముఖ్యమైన సేవల వివరాలు, పరిష్కరించే బోర్డులను ప్రదర్శించాలన్నారు. కార్యాలయాల్లో 100 సేవలపై ఏర్పాటు చేసిన బోర్డుల ఫోటోలను జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పంపాలని తెలిపారు. గుంతకల్ ఆర్డీవో కార్యాలయంలో పిజిఆర్ఎస్ ఫిర్యాదులు తక్కువగా ఉన్నాయని, కానీ రీఓపెన్ కేసులు ఎక్కువగా ఉన్నాయని, ఇవి త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సర్వే కి సంబంధించి రాబోయే రోజుల్లో ప్రభుత్వం నుండి దిశ, నిర్దేశాలు వస్తాయని తెలిపారు. తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, విఆర్ఓ, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ తదితర సిబ్బంది బదిలీలు కావడం జరిగిందని, పింఛన్ పంపిణీ కార్యక్రమం ఉన్నందు వలన ఈరోజు అందరూ విధుల్లో చేరే విధంగా చూడాలన్నారు. బదిలీలకు సంబంధించి వ్యక్తిగత, గ్రీవెన్స్, అనారోగ్య కారణాలు సంబంధించి మీరిచ్చిన అర్జీలను పరిశీలించి వాటిలో జెన్యూన్ గా ఉన్న వాటిని ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు బదిలీలు చేయడం జరిగిందని తెలిపారు. దీని తర్వాత ఎటువంటి బదిలీలకు ఆస్కారం ఉండదని తెలిపారు. కాబట్టి మీకు బదిలీ చేసిన ప్రదేశాలలో వెంటనే జాయిన్ కావాలని తెలిపారు. మీరు వెంటనే కార్యాలయంలో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు పథకాలు, పనులను అమలయ్యే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డిపో ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సమస్యలపై ఉమ్మడి సమావేశం




కదిరి, మేజర్ న్యూస్ : కదిరి ఆర్టీసీ డిపో నందు గల జై భీమ్ అసోసియేషన్ కార్యాలయం నందు ఎస్సీ ఎస్టీ ఆర్టీసీ ఎంప్లాయిస్ యొక్క శాఖా పరమైన సమస్యలపై ఎం ఈ ఎఫ్, జై భీమ్ అసోసి యేషన్ ఉమ్మడి సమావేశం గురువారం నిర్వహించారు. ఎంఈఫ్ జిల్లా అధ్యక్షులు జి నాగేంద్రనాథ్ మాట్లాడుతూ కదిరి డిపో నందు ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అత్యధిక సంఖ్యలో గలరని వారికి ఎంఈఎఫ్ జై భీమ్ అసోసియేషన్ లో ముందుండి సమస్యల పరిష్కారా న్ని కృషి చేస్తామని, అలాగే ఉద్యోగస్తులంతా ఐక్యంగా ఉంటే ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకొని సమస్యలను తక్షణం పరిష్కారం చేసే దిశగా ముందుకు సాగి విజయం సాధించవచ్చున్నారు. మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జై భీమ్ అసోసియే షన్ బలోపేతానికి ప్రతి ఒక్క ఉద్యోగి నిస్వార్థంగా కృషి చేయాలని కోరారు. జై భీమ్ అసోసియేషన్ సెక్రటరీ గంగాధర్ మాట్లాడుతూ డిపో నందు ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు ఏ సమస్యతో వచ్చిన రెండు యూనియన్లు కలిసికట్టుగా పనిచేసే వారి సమస్యలు పరిష్కారం చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజనల్ సెక్రటరీ ఆర్ జి నాయక్ , ఎమ్మార్పీఎస్ కదిరి నియోజకవర్గ నాయకులు విశ్వనాథ్ జై భీమ్ అసోసియే షన్ కదిరి సెక్రటరీ గంగాద్రి, గంగరాజు, జి ఎన్ స్వామి, రమణప్ప, ఎస్ వి. నర్సు పాల్గొన్నారు.

### అవినీతి అధికారిపై
# చర్యలు తీసుకోరా?

▸▸ మొదటి పేజీ తరువాయి

## ఎవరి దగ్గరా పైసలు తీసుకోలేదు

అవినీతి ఆరోపణలపై జూనియర్ అసిస్టెంట్ ను వివరణ అడగగా నేను ఎవరి దగ్గర పైసలు తీసుకోలేదు. సచివాలయ మహిళా ఉద్యోగి నుంచి డబ్బులు తీసుకున్నట్లు కొందరు ఆరోపణలు చేస్తున్నారు. దీనిపై పై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకున్న సిద్ధమే.

• షేక్షావలి,
జూనియర్ అసిస్టెంట్


హుందాగా సిగరెట్ తాగుతున్న జూనియర్ అసిస్టెంట్ షేక్షావలి

అప్పుడు కూడా అక్కడికి వెళ్ళడానికి ఇతడికి ఇష్టం లేక కొన్ని నెలలు మాత్రమే అక్కడ పని చేసే మళ్లీ గుంతకల్లుకు బదిలీ చేయించుకున్నాడు. ఇక్కడికి వచ్చినప్పటి నుంచి తోటి ఉద్యోగులు, చిన్నస్థాయి సిబ్బంది మరియు నాయకులు అని తేడా లేకుండా ప్రతి ఒక్కరితో పైసలు తీసుకుంటూ పనులు చేసేవాడని అనేక ఆరోపణలు ప్రస్తుతం కూడా వస్తున్నాయి. అంతేకాకుండా ఈ మధ్య కాలంలో ఒక సచివాలయం మహిళ ఉద్యోగితో రూ.60వేలు డిమాండ్ చేయగా రూ.30వేలు తీసుకొని పని చేసినట్లు సమాచారం. ఈ ఉద్యోగిపై పై అధికారులకు కొందరు ఫిర్యాదు చేసిన ఇంతవరకు ఇతనిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దీనికి కారణం ఏమిటనేది ఇంకా తెలియ రాలేదు. ప్రస్తుతం జరిగిన బదిలీలలో విడపనకలకు బదిలీ చేశారు ఇక్కడే ఉండాలని విశ్వ ప్రయత్నాలు చేసినా ఫలించలేదు అని సమాచారం.



## శింగనమల పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డీఎస్పీ

**ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు**

**శింగనమల,మేజర్ న్యూస్** : శింగనమల పోలీస్ స్టేషన్ ను అనంతపురం రూరల్ డీఎస్పీ టి. వెంకటేశులు అకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో ఇసుక అక్రమ రవాణా చేస్తే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మండల పరిధిలో శాంతి,భద్రతలు ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆయనతోపాటు శింగనమల సర్కిల్ ఇన్స్పెక్టర్ కౌలుట్లయ్య, శింగనమల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మండలంలో ప్రారంభమైన శరన్నవరాత్రులు



**గుంతకల్లు టౌన్, మేజర్ న్యూస్** : శరన్నవ రాత్రులను పురస్కరించుకొని మండలంలోని ఆయా అమ్మవారి ఆలయాల యందు అర్చకులు భక్తుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆలయాల యందు ఉదయం యాగశాల ప్రవేశము మహాగణపతి పూజ గంగపూజ నవగ్రహ జపములు హోమం, దేవి అభిషేకం, రుద్రాభిషేకం, సుందర కాండ పారాయణం సహస్ర కుంకుమార్చన మహా మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగం. సాయంత్రం ప్రదోషకాల పూజ అంకురార్పణ శతనామ కుంకుమార్చన అమ్మోరు పల్లకి సేవ వేద పారాయణం స్వస్తి పట్టణము విశేష హారతులు, మహా మంగళ హారతి అనంతరం భక్తులకు ప్రసాదము పంపిణీ చేశారు. యాడికి కన్యకా పరమేశ్వరి ఆలయం, పెద్దమ్మ తల్లి ఆలయం నందు అమ్మవారిని రాజరాజ రాజ రాజేశ్వరి దేవి అలంకారంలో , రాయల రాయలచెరువు గ్రామం యల్లమ్మ తల్లి ఆలయం నందు అమ్మవారు బాల త్రిపుర సుందరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చింది. మండల పరిధిలోని ఆయా ఆలయాలలో భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి తమ మొక్కులు చెల్లించుకున్నారు.

# బాలా త్రిపుర సుంధరి దేవి అలంకారంలో..

**ఉరగాద్రి చౌడేశ్వరి దేవి ప్రారంభమైన దేవి శరన్నవరాత్రులు.**



**ఉరవకొండ మేజర్ న్యూస్** : పట్టణంలోని కొండ దిగువన కొలువైన ఉరగాద్రి చౌడేశ్వరి ఆలయములో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఆలయ చైర్మన్ కొత్త శరత్ పర్యవేక్షణలో గురువారం లాంచనంగా ప్రారంభమైయ్యాయి. తొలి రోజు దేవాంగుల కుల దైవం ఉరగాద్రి చౌడేశ్వరి అమ్మవారు భక్తులకు బాలా త్రిపుర సుందరి దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అర్చకులు వేకువ జామునే ఊరగాద్రి చౌడేశ్వరి దేవి మూల మూర్తిని పట్టు వస్త్రాలు, సుగంధ పరిమళాలతో అందంగా అలంకరించి బాలా త్రిపుర సుందరీ దేవి రూపంలో కొలువు దీర్చారు. అనంతరం అమ్మవారికి విశేష అర్చనలు, విశిష్ట పూజలు శాస్త్రోప్తంగా జరిపారు. తదుపరి ఉదయం నుంచి రాత్రి 9 గంటల వరకు భక్తులకు అమ్మవారి దివ్య మంగళ స్వరూపాన్ని దర్శించుకునే అవకాశం కల్పించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారి ఆశీర్వచనం తీసుకొని తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ నిర్వాహకులు సమస్త భక్తజనానికి తీర్థప్రసాదాలను అందజేశారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఊరగాద్రి చౌడేశ్వరి దేవి దేవాలయ ప్రాంగణం విద్యుత్ దీప అలంకరణలో నూతన శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కొత్త శరత్ మాట్లాడుతూ ఈనెల 12 వ తేదీ వరకు ఉత్సవాలు జరుగుతాయని తెలిపారు. తొమ్మిది రోజుల్లో .. తొమ్మిది రూపాల్లో అమ్మవారు భక్తులకు దర్శనం ఇస్తారని, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని ఆయన వెల్లడించారు. శుక్రవారం అమ్మవారు గాయత్రీ దేవి రూపంలో భక్తులకు దర్శనమివ్వనున్నట్లు ఆలయ చైర్మన్ కొత్త శరత్ తెలిపారు.



### కష్టపడిన వడ్డెర్లకు
## నామినేటెడ్ పదవులు ఇవ్వాలి

**వడ్డెర్ల సంక్షేమ సంఘం సత్యసాయి జిల్లా అధ్యక్షులు మల్లేపల్లి ఉత్తన్న**

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్** : తెలుగుదేశం పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తూ.. పార్టీ అధికారంలోకి వచ్చేందుకు శాయశక్తులా పని చేసి.. కష్టపడిన వడ్డెర నాయకులను గుర్తించి నామినేటెడ్ పదవులు ఇవ్వాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును సత్యసాయి జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షులు మల్లేపల్లి ఉత్తన్న కోరారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రస్తుతం టీడీపీ ప్రభుత్వం నామినేటెడ్ పదవులు కేటాయిస్తున్న తరుణంలో.. పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో ఉంటూ, కష్టపడిన వడ్డెర నాయకులకు పదవులు ఇవ్వాలన్నారు. వడ్డెర్లకు రాజకీయ అవకాశం కల్పిస్తామని, నామినేట్ పోస్టులు గత వైసీపీ ఇచ్చిన దానికంటే మరింత ఎక్కువగా ఇస్తామని ఉండవల్లి నివాసంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారన్నారు. అలాగే మంత్రి నారా లోకేశ్ కూడా యువగళం పాదయాత్రలో వడ్డెర్లకు రాజకీయ అవకాశం ఇస్తానని మాట ఇచ్చారని గుర్తు చేశారు. పార్టీ కోసం లక్షలు వెచ్చించి, అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి వడ్డెర్ల మదిలో చిరస్థాయిగా నిలిచిన వడ్డెర బిడ్డకు కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలన్నారు. కుల సంఘాలలో ఏనాడు పని చేయని వారికి కార్పొరేషన్ చైర్మన్ పదవి కేటాయిస్తే కులానికి నష్టం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలో వడ్డెర జాతి బిడ్డలకు చేసింది శూన్యమని, టీడీపీ ప్రభుత్వంలోనైనా వడ్డర్లను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడిన వ్యక్తులకే నామినేటెడ్ పదవులలో ప్రాధాన్యత కల్పించాలని ఆయన కోరారు.

### త్రిపుర సుందరిగా
## దర్శనమిచ్చిన కొల్హాపురి మహాలక్ష్మి



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** : అనంతపురం హెచ్ఎల్సీ కాలనీలోని అక్కల్కోట్ మహారాజ్ వలి స్వామి ఆశ్రమంలో కొలువైన శ్రీ కొల్హాపురి మహాలక్ష్మి అమ్మవారు త్రిపుర సుందరిగా దర్శనమిచ్చారు. నవరాత్రులను పురస్కరించుకొని ఆశ్రమము లో ఉదయం విశేష పూజలను నిర్వహించారు. సాయంత్రం అమ్మవారు త్రిపుర సుందరిగా అలంకరించుకొని భక్తులకు సాక్షాత్కరించారు. మహా మంగళ హారతి అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలలో ప్రతిరోజు అమ్మవారు విశేష అలంకరణలో దర్శనమిస్తుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలన్నారు.



### జనసేన ఆధ్వర్యంలో
## నారాయణ నామస్మరణ..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** జనసేన అధ్యక్షులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా.. జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం ఆదేశాల మేరకు గురువారం అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో శ్రీ బాలాజీ కళ్యాణ మండపం శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో భజన కార్యక్రమం... నారాయణ నామస్మరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శిలు జయమ్మ, ముప్పురి కృష్ణ, నగర ఉపాధ్యక్షులు సదానందం, జక్కిరెడ్డి ఆదినారాయణ, నగర ప్రధాన కార్యదర్శిలు మేదర వెంకటేష్, నగర కార్యదర్శిలు లాల్ స్వామి, నగర సహాయ కార్యదర్శులు వల్లంశెట్టి వెంకటరమణ, వీరమహిళలు అనసూయ, దాసరి సరిత, మంజుల, శరణ్య నాయకులు తిమ్మప్ప, గోవర్ధన్, బళ్లారి అనిల్, మంజు, లక్ష్మణ్, రామాంజి తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా అర్బన్ బ్యాంక్
## దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు ప్రారంభం..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** : ఘనంగా అర్బన్ బ్యాంక్ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథిగా అనంతపురం జిల్లా సహకార అధికారి ఈ అరుణ కుమారి విచ్చేసి,మొదటి రోజున బాలా త్రిపుర సుందరి అవతారంలో ఉన్న అమ్మవారిని దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సహకార వ్యవస్థలో ఇలాంటి దసరా ఉత్సవాలను నిర్వహించడం చాలా సంతోషదాయకమని జిల్లాలో అనేక సహకార సంఘాలు ఈ ఉత్సవాలలో స్ఫూర్తిగా తీసుకొని సహకార వ్యవస్థను బలోపేతం చేయాలని ఆమె కొనియాడారు. అనంతపురం అర్బన్ బ్యాంక్ తన వ్యాపార లావాదిలతోపాటు సామాజిక స్పృహ కలిగి ఉండి సేవా కార్యక్రమాలతో పాటు ఇలా ఉత్సవాలు నిర్వహించడం మరి మొట్టమొదటిగా ఈ కార్యక్రమానికి నన్ను విశిష్ట అతిథిగా పాల్గొనడం ఆ అమ్మవారి కరుణాకృప దయతో బ్యాంకు మరింత అభివృద్ధి చెంది జిల్లాలోనే కాదు రాష్ట్రంలోనే ఉత్తమ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు నిలవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి చైర్మన్ మురళీధర్ అధ్యక్షత వహించగా కనుల పండగ ప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ వడ్డే వెంకటాద్రి ,గోల్డ్ బాష, పాలకవర్గ సభ్యులు రోల భాస్కర్ ఎం. చంద్రశేఖర్ ,కృష్ణకుమార్, బావిగడ్డి రమణయ్య, సుంకర రమేష్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## పంటల సాగులో మెలుకువలు పాటిస్తే అధిక దిగుబడులు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ మండలం ఆలమూరు, కట్టకిందపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి జె.శశికళ రైతులకు పంటల సాగులో చీడపీడల నివారణకు ఎలాంటి మందులు పిచికారి చేయాలి,



ఎలాంటి సస్యరక్షణ చేపట్టాలి అనే అంశాలపై క్షుణ్ణంగా వివరించారు. రైతులకు పంటల సాగులో వ్యాధులు సోకినప్పుడు, పంట దిగుబడి కోసం ఎలాంటి విత్తనాలు వేయాలి, ఎరువులు వాడాలి అనే వాటిపై స్థానిక రైతు సేవా కేంద్రాలలో సిబ్బందిని అడిగి తెలుసుకోవాలని రైతులకు తెలియజేశారు. రైతులకు ఎల్లప్పుడూ సేవలు అందించడానికి వ్యవసాయ శాఖ సిబ్బంది అందుబాటులో ఉంటారని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెరికల్చర్ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి,ఉద్యానవన విస్తరణ అధికారి, ఆర్ఎస్కె సిబ్బంది, సర్పంచ్లు, జెబిఎన్ఎఫ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ముక్కిడి పేటలో తోపుడు బండ్ల వరుస చోరీలు

### - దోబీల తోపుడు బండ్లు దొంగల టార్గెట్

హిందూపురం మేజర్ న్యూస్: వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి లోని ముక్కిడి పేటలో ఇటీవల రాత్రి వేళల్లో చోరీలు జరుగుతున్నాయి.ఇందులో ప్రధానంగా దోబీలు తోపుడు బండ్లు దొంగలు టార్గెట్గా చేసుకొని ఒక్కొక్క రోజు ఒక్కొక్కటిగా దోచు కెళు న్నారు.కొంతమంది దోబీలు గ్రామీణ ప్రాంతాల నుండి విచ్చేసి ముక్కిడి పేటలో పగలంతా తోపుడుబండ్లపై బట్టలు ఇస్త్రీ చేస్తూ కుటుంబ జీవనాలు సాగిస్తున్నారు. పగలంతా పనిచేసి సాయంత్రం వేళలో పరిచయమున్న వారి ఇల్లు వద్ద బండ్లను వదిలి వెళుతుంటారు. ఆబండ్లను రాత్రి వేళల్లో గుర్తుతెలియని దొంగలు దొంగలిస్తుడడంతో దోబీలు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. బుధవారం రాత్రి కోడిపల్లికి చెందిన లక్ష్మీనారాయణ( బాలయ్య) కు చెందిన తోపుడుబండి చోరీకి గురైంది.గురువారం ఉదయం వచ్చి చూసేసరికి తోపుడు బండి కనపడకపోవడంతో లబో దిబో మంటూ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు.ఇదేవిధంగా గతవారం రోజుల క్రితం పట్టణంలోని గుడ్డం ప్రాంతానికి చెందిన అంజి,కలిపి గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ అనే వ్యక్తులకు సంబంధించిన తోపుడు బండ్లు ముక్కిడి పేటలోనే చోరి కి గురయ్యాయి.రోజు వారి వారి గ్రామాల నుండి పట్టణానికి వచ్చి బట్టలు ఇస్త్రీ చేసి జీవనం సాగిస్తున్నారు.అయితే జీవనోపాధికి ఆధారంగా ఉండే తోపుడు బండ్లు చోరీకి గురి కావడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.తమతోపుడు బండ్లు చోరీకి గురయ్యాయని పోలీసులకు ఫిర్యాదు కూడా చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని చోరీలు అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## నేడు పుట్టపర్తిలో స్వర్ణాంధ్ర అభివృద్ధి 2047 విజన్‌పై సమావేశం

పుట్టపర్తి మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన 2047 స్వర్ణాంధ్ర విజన్ సమావేశాన్ని శుక్రవారం నిర్వహిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. పుట్టపర్తి పట్టణంలోని సాయి ఆరామం నందు ఉదయం 10.30 గంటలకు నిర్వహించడం జరుగుతుందని,ఈ సమావేశానికి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర తో పాటు అందరూ ఎమ్మెల్యేలు, పార్లమెంటు సభ్యులు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్ననున్నారు. రానున్న ఐదేళ్లలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలు,ఆయా నియోజకవర్గాల అభివృద్ధికి ప్రభుత్వం చేయాల్సిన పనులు,కార్యక్రమాలపై ఈ సమావేశంలో జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీ, అధికారులతో సలహాలు, సూచనలు తీసుకోనన్నారు.

## జిల్లాలో 872.8 మిల్లీమీటర్ల వర్షపాతం

**పుట్టపర్తి క్రైమ్: మేజర్ న్యూస్** : జిల్లాలో బుధవారం రాత్రి కురిసిన వర్షానికి 872.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. దీంతో గురువారం పుట్టపర్తి మండలంలో సాహెబ్ చెరువు మరవ పారగా, చెక్ డాములు నిండి పొర్లుతున్నాయి. జిల్లాలో 32 మండలాలకు గాను అమరాపురం, బత్తలపల్లి, మండలాల్లో వర్షం కురవలేదు. మిగతా 30 మండలాల్లో ఒక మోస్తారు వర్షం పడింది. అత్యధికంగా చెన్నె కొత్తపల్లిలో 82.4 మిల్లీమీటర్లు, పుట్టపర్తిలో 77.4.మీ.మీ, లేపాక్షిలో 60.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. అమడగూరు లో అది తక్కువగా 3.6 మీ.మీ వర్షపాతం నమోదయింది. పలు చిన్న చిన్న చెరువులలోకి నీరు రావడం జరిగింది. దీంతో బోరు బావులలో నీటిమట్టం పెరుగుతుందని రైతులు అభిప్రాయపడుతున్నారు.



## 29వ వార్డులో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

**కదిరి, మేజర్ న్యూస్ :** పట్టణ పరిధిలోని 29వ వార్డులో కదిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు 29 వార్డులో టిడిపి పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్ ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం నిర్వ హించడం జరిగింది . వార్డులోని ప్రతి ఇంటికి నూరు రోజుల్లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఇంటింటికి ప్రజలకు వివరించడం జరిగింది. ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు ప్రజలకి వివరిస్తూ సూపర్ సిక్స్ లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని ఎన్డీఏ ప్రభు త్వం అమలు చేసే విధంగా ప్రభుత్వ పని తీరు ఉంటుందని తెలియజేస్తూ ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో వివరించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, టిడిపి మైనార్టీ నాయకులు చాంద్ భాష, నాయు డు, దాదా



పీర్, సిరాజ్, మాజీ కౌన్సిలర్ ఖాదర్ బాషా నాయకు లు మొహమ్మద్ , భాష, సచివాలయం సిబ్బంది విజయ్, కీర్తి, సాయి అశ్విని,ఎన్డీఏ కూటమి సభ్యులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టండి

### - కమిషనర్‌కు ఎమ్మెల్యే ఆదేశం

**కదిరి, మేజర్ న్యూస్:** పట్టణంలోని హిందూ పూర్ క్రాస్ ప్రాంతంలో రోడ్డు గుంతల మయంగా మారింది. ఈ రోడ్డుపై పట్టణవాసుల తోపాటు పెద్దపెద్ద వాహనాలు రాకపోకలు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి దర్శనం కోసం కర్ణాటక భక్తులు అధిక సంఖ్యలో ప్రతిరోజు కదిరి పట్టణానికి వస్తున్నారు. రోడ్డు గుంతల మయంగా మారడంతో ప్రయా ణికులు ఇబ్బందులు వర్ణనాతీతం. గురువారం గుంతల మయంగా మారిన రోడ్డును ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ స్వయంగా పరిశీలించారు. వెంటనే మరమ్మతులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ కిరణకు మార్ కు సూచించారు. పట్టణం లో ఇక్కడ కూడా రోడ్లు గుంతలు ఉండకూడదని తెలిపారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా




చూసుకోవాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులు సిబ్బందిపై ఉందని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కృష్ణ మనోహర్ నాయుడు, ఇస్మాయిల్ ఉన్నారు.

## బాలా త్రిపుర సుందరి అలంకారంలో దర్శనమిచ్చిన దుర్గామాత

### - వైభవంగా మొదలైన శరన్నవరాత్రులు

హిందూపురం మేజర్ న్యూస్: విజయదశమి పురస్కరించుకొని శరన్నవరాత్రులలో భాగంగా మొదటి రోజైన గురువారం ప్రపంచ ప్రసిద్ధిగాంచిన లేపాక్షి శ్రీ దుర్గా వీరభద్రేశ్వర స్వామి ఆలయంలో శ్రీ దుర్గా దేవి అమ్మవారు బాల త్రిపుర సుందరిగా భక్తులకు దర్శనమిచ్చింది. లేపాక్షి ఆలయ అభివృద్ధి కమిటీ



చైర్మన్ కరణం రమానందన్ ఆధ్వర్యంలో శరన్నవరాత్రులను అత్యంత వైభవంగా ఆరంభించడం జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారికి వీరభద్ర స్వామికి ఆలయ అర్చకులు వేకువ జామ నుండి వేదమంత్రాలతో ప్రత్యేక అభిషేకార్చన నిర్వహించి, వివిధ రకాలైన పరిమళ పుష్పాలతో ప్రత్యేక అలంకారము చేయడం జరిగింది. అమ్మవారి దర్శనార్థం విచ్చేసిన భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదలను అందజేశారు. లేపాక్షి ఆలయంలో అత్యంత వైభవంగా పూజ కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రత్యేక చొరవ చూపుతున్న ఆలయ కమిటీ చైర్మన్ రమానందన్ కి అనేక ప్రాంతాల నుండి విచ్చేసిన భక్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు లక్ష్మీనరసింహ, శ్రీనివాస్ కుమార్, ఆలయ నిర్వహణ అధికారి నరసింహమూర్తి, ఇన్స్పెక్టర్ నరసింహ సింగ్, గ్రామ పెద్దలు, అత్యధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు.



## భారీ కాన్వాయ్‌తో తాడిపత్రి గడ్డపై జెసి..

### - సుంకులమ్మకు ప్రత్యేక పూజలు చేసిన జెసి
### - అడుగడుగునా కేకలు కేరింతలతో ఘన స్వాగతం



తాడిపత్రి మేజర్ న్యూస్ : భారీ కాన్వాయ్ తో మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి తాడి పత్రి గడ్డపై గురువారం అడుగుపెట్టారు. హైదరాబాదులోని తన నివాసంలో అనారోగ్యం కారణంగా వైద్యుల సలహా మేరకు ఆయన విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆరోగ్యం కుదుటపడి హైదరాబాద్ నుండి తాడిపత్రి కి వస్తున్న సందర్భంగా టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, జెసి కుటుంబ అభిమానులు భారీ ఎత్తున ఘన స్వాగతం పలకడానికి జిల్లా సరిహద్దు సుంకులమ్మ దేవాలయం వద్దకు చేరుకున్నారు. జెసి ప్రభాకర్ రెడ్డి సుంకులమ్మ గుడి వద్దకు చేరుకోవడంతో కేకలు కేరింతలతో బాణాసంచాలు కాలుస్తూ, పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. జేసీ ని చూసి అభిమానుల్లో ఆనందం వెల్లువెత్తింది. అనంతరం ఆయన సుంకులమ్మ దేవాలయం నందు అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు. పూజ అనంతరం ఆయన దాదాపు 500 భారీ కాన్వాయ్ తో కిష్టిపాడు రాయల చెరువు, చుక్కలూరు మీదుగా తాడిపత్రి కి చేరుకున్నారు. అడుగడుగునా ఆయనకి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం జేసీ నివాసం నందు భారీ ఎత్తున విందు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు ఎస్వీ రవీంద్రారెడ్డి, చవ్వ గోపాల్ రెడ్డి,వెన్నపూస మల్లికార్జున రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, జనసేన నాయకులు కదిరి శ్రీకాంత్ రెడ్డి మరియు తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు, నాయకులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కిటకిటలాడిన ఆలయాలు



ధర్మవరం టౌన్ న్యూస్:: పట్టణంలోని వాసవి గుడి, తొగట వీధిలోని శ్రీ శాంత కళా చౌడేశ్వరి దేవి ఆలయం, లక్ష్మీ నగర్ లోని శ్రీ చౌడేశ్వరి ఆలయంలో భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి. ఇందులో భాగంగా పట్టణంలోని కెపిటివీధిలో వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దసరా శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి మొదటి రోజున అమ్మవారు పార్వతీదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. అర్చకులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జూటూరి రమణయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ గుప్తా కార్యదర్శి తబ్బుల శ్రీనివాసులు కోశాధికారి పిన్ను అశోక్ కుమార్, ఆలయ కమిటీ చైర్మన్ పిన్ను శ్రీనివాస ప్రసాద్ తో పాటు అనుబంధ సంఘం ఆర్యవైశ్యులు, భక్తాదులో పాల్గొన్నారు.

పట్టణంలోని తొగట వీధిలో గల శ్రీ శాంత కళా చౌడేశ్వరి దేవి ఆలయంలో ఆలయ అభివృద్ధి సంఘం అధ్యక్షులు బంధనాథం వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి సిరివెళ్ల రాధాకృష్ణ ,కోశాధికారి వెంకటేశులు, (చిట్టి) తదితర సభ్యుల ఆధ్వర్యంలో శరన్నవరాత్రుల 41 వ మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. మొదటి రోజున అమ్మవారు శ్రీ బాల త్రిపుర సుందరీ దేవి అలంకరణలో దర్శనమిచ్చారు.

పట్టణంలోని లక్ష్మీ నగర్ రాజేంద్రనగర్ లో గల శ్రీ రాజ్యలక్ష్మి చౌడేశ్వరి దేవి ఆలయంలో కమిటీ ఆధ్వర్యంలో శరన్నవరాత్రుల మహోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మొదటి రోజున అమ్మవారు బాలా త్రిపుర సుందరీ దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. భక్తాదులు అమ్మవారి దర్శనం కోసం బారులు తీరారు.

# మంచి గుర్తింపు తెచ్చేలా విధులు నిర్వర్తించాలి..

-నూతన ఎంపీడీవో. ఎస్. సాయి మనోహర్.



ధర్మవరం టౌన్ న్యూస్ ఎంపీడీవో కార్యాలయమునకు మంచి గుర్తింపు తెచ్చేలా అధికారులు సిబ్బంది తమ విధులను నిర్వర్తించాలని నూతన ఎంపీడీవో ఎస్. సాయి మనోహర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ధర్మవరం ఎంపీడీవో కార్యాలయంలో వారు ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించారు. వీరి సొంత ఊరు కనేకల్లు మండలం ఎన్. హనుమాపురం గ్రామం. గ్రూప్ వన్ లో ఉత్తమ ప్రతిభ కనపరచడంతో మొట్టమొదటి జాయినింగ్ ధర్మవరం నియోజకవర్గ మూ లోని బత్తలపల్లి లో రెండు సంవత్సరాలు ఎంపీడీవో గా విధులు కొనసాగించారు. అనంతరం ధర్మవరం కు ఎంపీడీవో గా బదిలీ అయ్యారు. అనంతరం కార్యాలయ సిబ్బంది, అధికారులు నూతన ఎంపీడీవోకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కార్యాలయములోని అధికారులకు సిబ్బందికి సమావేశాన్ని నిర్వహించి పలు విషయాలను వారు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఉద్యోగి తన విధులను బాధ్యతతో, సేవా భావంతో నిర్వర్తించి మండల, గ్రామ ప్రజలకు మంచి సేవలను అందించాలని తెలిపారు. తాను కార్యాలయ సిబ్బందితో అధికారులతో సమన్వయంతో పని చేస్తూ, అన్ని రాజకీయ పార్టీలతో కార్యాలయ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించే విధంగా, ప్రణాళిక బద్ధంగా గడువులోగా టీం వర్క్ సమస్యలను తప్పక పరిష్కరిస్తారని తెలిపారు. మండల పరిధిలోని గ్రామాలలో నీటి కొరత, వీధి దీపాలు ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని తెలిపారు. వికసిత్ ఏపీలో ఉండేలా మన ధర్మవరం కూడా ఉండేలా తన బాధ్యతలు నిర్వర్తిస్తానని తెలిపారు. ఇండస్ట్రీలు కళాకారుల సమస్యలను తీర్చుట, ఉపాధి హామీ, హార్టికల్చర్ తదితర అంశాలలో ప్రత్యేక శ్రద్ధను కనపరిస్తానని తెలిపారు. ప్రతి వ్యక్తికి విద్యా, వైద్యం, ఉపాధి ఉండేలా కృషి చేస్తానని తెలిపారు. స్వయం ఉపాధిని కల్పించుటలో మెరుగైన పాత్రను అధికారుల ద్వారా వచ్చేలా చేస్తాన ని తెలిపారు. గ్రామ ప్రజలు సమస్యలు పరిష్కరించకపోతే కఠినంగా ఉంటానని తెలిపారు. గ్రామ ప్రజలకు మండల పరిషత్ కార్యాలయంలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, నిర్భయంగా ప్రజలు తమ సమస్యలను తెలుపవచ్చునని తెలిపారు.

## రామగిరి

# ఎంపీడీవోగా ఆజాద్..



రామగిరి మేజర్ న్యూస్: రామగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఆజాద్ బుధవారం నూతన బాధ్యతలు తీసుకున్నాడు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్చాలు అందించి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతలు తీసుకున్న ఆజాద్ మాట్లాడుతూ మండల అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రజలకు అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు.

## విలేఖరి మదన్ మోహన్‌ను

# పరామర్శించిన ఉషశ్రీ చరణ్ రెడ్డి

గోరంట్ల,మేజర్ న్యూస్ :ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న గోరంట్ల మండలం విశాలాంధ్ర విలేకరి మదన్ మోహన్ కుమార్ ని మాజీ మంత్రి, వైసీపీ జిల్లా అధ్యక్షురాలు %౦% పెనుకొండ నియోజకవర్గం ఇన్ చార్జ్ ఉషాశ్రీచరణ్ భర్త చరణ్ రెడ్డి గోరంట్ల లోని వారి ఇంటికి వెళ్లి పరామ ర్శించారు, ధైర్యంగా ఉండాలని తెలిపారు, ఈ కార్య క్రమంలో ఉప సర్పంచ్ రాజారెడ్డి,పట్టణ కన్వీనర్ మేడర్ శంకర్, కె.వి.రమణారెడ్డి,వీరనారాయణ రెడ్డి,అరుణ్ కుమార్, భక్తర్ రెడ్డి,చందు,బాషా, తదితరులు పాల్గొన్నారు.



## మొదలైన దేవీ నవరాత్రులు...



రామగిరి మేజర్ న్యూస్: మండలంలోని అన్ని దేవాలయాల్లో దేవి నవరాత్రులు ప్రారంభమయ్యాయి. రామగిరి లోని గంగమ్మ దేవాలయంలో గంగమ్మ తల్లి గురువారం బాలా త్రిపుర సుందరి దేవి అవతారంలో దర్శనమిచ్చింది. బెస్త శివ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆకు పూజను అమ్మవారికి సమర్పించారు .భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

## బాలా త్రిపుర సుందరి దేవి అలంకరణలో ఎల్లమ్మ..



రామగిరి మేజర్ న్యూస్: స్వస్తిశ్రీ క్రోధి నామ సంవత్సరం, దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా, వెంకటాపురంలో వెలసిన శ్రీ యల్లమ్మ అమ్మవారు "బాలా త్రిపుర సుందరి దేవి" అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించు కున్నారు. దేవీ నవరాత్రుల సందర్భంగా అమ్మవారి ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు.

## భక్తి,శ్రద్ధలతో శవన్నవరాత్రి ఉత్సవాలు



సోమందేపల్లి మేజర్ న్యూస్ మండల కేంద్రంలోని పాతఊరు లో వెలసిన,తొగటవీర క్షత్రీయుల ఆరాధ్య దైవం అయిన చౌడేశ్వరీ మాతా అమ్మవారి ఆలయంలో గురువారం నవరాత్రి ఉత్సవాలు మొదలయ్యాయి,ఆలయ ధర్మకర్త డిసి ఈశ్వరయ్య దంపతులు వేద పండితుల మంత్రాలతో మొదటి రోజు నవరాత్రి ఉత్సవాలు మొదలు పెట్టారు,ధ్వజస్థంభానికి గంగ పూజ,ప్రత్యేక పూజలు చేసి,జెండా ఆవిష్కరణ చేసి,కళశం తో అమ్మవారి గుడీ చుట్టు తిరిగారు డిసి ఈశ్వరయ్య దంపతులు, తొగట వీర క్షత్రియ కులస్తులు ,ఇందులో భాగంగ చౌడేశ్వరీ అమ్మవారి మూల విరాట్ కు నెయ్యి,పాలు,చక్కెర,కొబ్బరి నీళ్లు,కుంకుమ తదితర పదార్థాలతో అభిషేకం చేసారు పండితులు,దసర పండుగ వరకు,అమ్మవారిని ఒక్కొక్క రోజు ఒక్కొక్క అలంకరణతో అవతార అలంకరణ ఉంటుందన్నారు ఆలయ ధర్మకర్త డిసి ఈశ్వరయ్య,ఈ కార్యక్రమంలో డిసి నారాయణస్వామి,ఎంపిటిసి పూజారి ఈశ్వరయ్య, మండల తొగటవీర క్షత్రీయ సంఘం అధ్యక్షులు సిసి హరి,జ్యోతి సంఘం అధ్యక్షులు బండారు శీనా,పూజారి శంకర,భాస్కర్,రంగన ప్రసాదు,బండారు ఆంజినేయులు, గోపాల్ ,బాలు, రమేష్ ,అశ్వర్థ, మహిళలు పాల్గొన్నారు....

## కన్యకాపరమేశ్వరికి అయోధ్య రాముడిగా అలంకరణ





సోమందేపల్లి మేజర్ న్యూస్ ప్రపంచ వ్యాప్తంగ గురువారం దసర పండుగను పురస్కరించుకుని శరన్నవరాత్రులు మొదలయ్యాయి,ఇందులో భాగంగ గురువారం స్థానిక మండల కేంద్రంలోని ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి మాతకు,కన్యకాపరమేశ్వరీ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆర్యవైశ్యులు,నవరాత్రుల సందర్భంగ కన్యకా పరమేశ్వరి అమ్మవారిని సాయంత్రం అయోధ్య రాముడిగ అలంకరణ తో ఉంచారు ,ఆ దేవి కృపా,ఆశీశులు గ్రామస్థులు, కార్మికులు, కర్షకులు,నేతన్నల,రైతన్నల పై ఉండాలని ఆకాంక్షించారు ఆర్యవైశ్యులు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు అర్చకులు భక్తులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ మారుతికి ఘన సన్మానం



గోరంట్ల,మేజర్ న్యూస్ : మండలం నూతన తహసిల్దార్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన జి మారుతి కి మల్లాపల్లి పంచాయతీ మరియు పార్లమెంట్ టిడిపి కార్యదర్శి దేవా నరసింహప్ప ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సన్మానం చేశారు, అలాగే రైతులు ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కోరారు, ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ భాషా,స్టోర్ డీలర్ శ్రీధర్, టిడిపి సీనియర్ నాయకులు గంగిరెడ్డి, రామాంజనేయరెడ్డి, వెంకటరెడ్డి, గంగిరెడ్డి, ప్రభాకర్,నరసురామ్, నాగేంద్ర, అశ్వర్థప్ప,తదితరులు పాల్గొని సన్మానం చేసి,శు భాకాంక్షలు తెలిపారు.

## ఇచ్చిన హామీని 24 గంటల్లోనే నెరవేర్చిన సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం పుచ్చకాయలమాడలో తలారి గంగమ్మ, కవిత కుటుంబాలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీను 24 గంటల్లోనే నెరవేర్చడంపై అనంతపురం రూరల్ మండలం రాచానుపల్లి టిడిపి నాయకులు ఎడపల్లి మంజు గురువారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గంగమ్మ కొడుకు అశోక్ కుమార్ కు ఎలక్ట్రికల్ ఆటో,కవిత భర్తకు వైద్యం కోసం సీఎం రిలీఫ్ ఫండ్ కింద లక్ష ఆర్థికసాయం అందించి ఆ కుటుంబాలకు అండగా నిలిచారని కొనియాడారు. ప్రజా సంక్షేమం కోసం పరితపించి పాలిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో నడిపిస్తున్న టిడిపిలో పనిచేయడం గర్వంగా ఉందని ఎడపల్లి మంజు తెలిపారు.

## ట్రాన్స్ ఫార్మర్ నుండి నిప్పులు... భయాందోళనలో స్థానికులు

### – సమస్యను పరిష్కరించాలని విద్యుత్ ఏఈకు విజ్ఞప్తి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ట్రాన్స్ ఫార్మర్ నుండి ఒక విధమైన సౌండ్ తో పాటు నిప్పులు రాలుతుండడంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయాందోళనకు గురవుతున్నామని, విద్యుత్ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని నగరంలోని 49వ డివిజన్, ఇందిరాగాంధీ నగర్ (నియర్ ) ప్రసాద్ తో పాటు ఇంటిపక్కల ప్రజలు కోరుతున్నారు. గత కొన్ని రోజులుగా ట్రాన్స్ ఫార్మర్ కు ఇలాంటి సమస్య ఉన్నప్పటికీ విధ్యుత్ శాఖాధికారులు మరమ్మతులు చేస్తున్నప్పటికి.. గురువారం మళ్లీ నిప్పులు రాలుతున్నాయి. కావున సమస్యను విద్యుత్ ఏఈ సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఏపీమోడల్ స్కూల్ విద్యార్థులకు ఇంటర్ షిప్ వర్క్

గార్లదిన్నె మేజర్ న్యూస్ : పదవతరగతి, ద్వితీయ సంవత్సరపు ఇంటర్మీడియట్ ఒకేషనల్ కోర్సులు చదువుతున్న విద్యార్థులకు సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో 12 రోజుల వర్క్ ఇంటర్న్ షిప్ ప్రారంభించడం జరిగింది, ఇందులో భాగంగా ప్రిన్సిపాల్ సతీష్ ఒకేషనల్ ట్రైనర్స్ విద్యార్థులకు స్కిల్స్ ని పెంపొందించే అనుగుణంగా విద్యార్థులకు వారి వారి పరిసరాలకు దగ్గరలో వుండే ఇంటర్నెట్ షాప్, మీ సేవా లో, టెక్స్ టైల్స్ , మెడికల్ ఏజన్సీ, ఫైనాన్స్ కార్పొరేషన్ లోను, డిజిటల్ ఫోటో షాప్స్ మరియు సచివాలయం లోను, అనుమతులు ఇపించారు. ఇందులో భాగంగా కంప్యూటరు ఒకేషనల్ కోఆర్డినేటర్ యోగేశ్ కుమార్ రెడ్డి విద్యార్థులను కలిసి ఇంటర్న్ షిప్ గురుంచి అడిగి తెలుసుకున్నారు, విద్యార్థులు కంప్యూటర్ ట్రైనర్ మాస్టర్ నిరంజన్ రెడ్డి, నరసింహ మూర్తి సార్లు అందుబాటులో వుంటారు అని తెలియ చేశారు.

## సత్యసాయి జిల్లాలో భారీ వర్షపాతం నమోదు..

పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లా పరిధిలో భారీ వర్షం కురిసినట్టు కలెక్టర్ కార్యాల అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం రాత్రి నుంచి గురువారం ఉదయం వరకు జిల్లాలోని 30 మండలాల పరిధిలో 872.8 మిల్లీమీటర్ల వర్షం కురిసిందని పేర్కొన్నారు. జిల్లాలో అత్యధికంగా చేన్నేకొత్తపల్లి మండలంలో 82.4 మిల్లీమీటర్లు, పుట్టపర్తి మండలంలో 72.4, లేపాక్షిలో 60.2, రొద్దంలో 59.6, హిందూపురంలో 54.6, కొత్త చెరువులో 47, చిలమత్తూరులో 46.8, పరిగిలో 40.6, సోమందేపల్లిలో 40.4, నల్లమడలో 38.6, బుక్కపట్నంలో 34.2, మడకశిరలో 34, గోరంట్లలో 31.2, తలుపులలో 30.4, ఆగలిలో 23.4, కనగానపల్లి లో 22.4, తనకల్లులో 18.2, నంబుల పూలకుంటలో 17.2, ముదిగుబ్బలో 15.4, ఓబులదేవరచెరువులో 15.4, పెనుకొండలో 13.2, ధర్మవరంలో 12.4, రోళ్లలో 12.2, నల్ల చెరువులో 11.8, తాడిమర్రిలో 9, రామగిరి లో 8.4, కదిరిలో 6.6, గుడిబండలో 6, ఆమడగూరులో 5.2, గాండ్లపెంటలో 3.6 మిల్లీమీటర్ల వర్షం కురిసింది అన్నారు.

## వాల్మీకి కళ్యాణ మండపం భూమి పూజ కార్యక్రమం



పరిగి మేజర్ న్యూస్ :శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పరిగి మండల కేంద్రంలో వాల్మీకి విగ్రహానికి హిందూపురం ఎంపీ బికే పార్థసారధి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వాల్మీకి కళ్యాణ మండపం భూమి పూజా కార్యక్రమం సందర్భంగా వాల్మీకి సంఘం నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వాల్మీకి కళ్యాణ మండపం భూమి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో బి కే పార్థసారథి మాట్లాడుతూ పరిగి మండల కేంద్రంలో వాల్మీకి కళ్యాణ మండపం నిర్మించడం చాలా సంతోషంగా ఉందని 2016-18 సంవత్సరంలో తమ కుల దైవం అయిన శ్రీ బీరలింగేశ్వర స్వామి సన్నిధిలో కళ్యాణ మండపం ఏర్పాటు చేయాలని ఈ వాల్మీకి కళ్యాణ మండపానికి పార్లమెంటు సభ్యుల నిధి నుండి కోటి రూపాయలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు , కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పొలం పిలుస్తోంది కార్యక్రమంతో రైతులకు అవగాహన



**పరిగి మేజర్ న్యూస్ :**పొలం పిలుస్తోంది కార్యక్రమం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పరిగి మండలంలోని మోద శ్రీరంగరాజుపల్లి గ్రామాల్లో నిర్వహించడం జరిగింది వ్యవసాయ , అనుబంధ శాఖలైన పశుసంవర్ధక పట్టు పరిశ్రమ ప్రకృతి వ్యవసాయం శాఖల అధికారులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారిణి ఎస్ విజయ భారతి మాట్లాడుతూ వేరుశనగ పంటలో విత్తన శుద్ధి అంతర పంట కంచె పంట ఆకర్షక పంట కలుపు మందుల ఆవశ్యకత , రైతు సేవ కేంద్రంలోని ఎరువుల లభ్యత నానో యూరియా మరియు నానో డిఏపీ వాడకం గురించి డ్రిప్పు స్ప్రింక్లర్లు సబ్సిడీ గురించి తెలియజేశారు పట్టు పరిశ్రమ శాఖ నంజుండరావు మాట్లాడుతూ తక్కువ వ్యవధిలో అధిక ఆదాయం వచ్చే పంట పట్టు పురుగుల పెంపకం అని డిపార్ట్ మెంట్ వారు మల్బరీ తోటకు కొత్తగా నాటితే బిసి ఓసి మైనారిటీ రైతులకు 22500 ఎస్సీ ఎస్టీ వాళ్లకు 27000 సబ్సిడీ మరియు పట్టుపురుగుల పెంపకం పెద్ద షెడ్డు నిర్మాణం కొరకు 337500 చిన్న షెడ్డు నిర్మాణం కొరకు 243750 ఉపాధిహామీ పథకం ద్వారా మల్బరీ తోటకు ఎకరాకు ఒక సంవత్సరానికి 60,000 షెడ్డుకు 300000 రూపాయలు రాయితీ అందుబాటులో కలవని తెలియజేశారు మన ప్రకృతి వ్యవసాయం చేయడం వలన భూమి మరియు వాతావరణ కాలుష్యం కాకుండా నివారించవచ్చు అంతే కాకుండా రైతు పెట్టుబడులు తగ్గి భూసారం పెరిగి అధిక దిగుబడి వస్తుంది. మనం రసాయనాలు వాడకుండా ప్రకృతి వ్యవసాయం చేయడం వలన భూమి గుళ్ళబారి భూమికి మేలుచేసే సూక్ష్మజీవులు రెట్టింపు అవుతాయి నీటిని పట్టి ఉంచే సామర్థ్యం పెరుగుతుంది.ప్రకృతి వ్యవసాయం చేయడం వలన వన్యప్రాణులను మనుషుల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో ఒకే పంట కాకుండా పలురకాల పంటలు వేయడం వలన పురుగు ఉధృతి తగ్గి అధిక దిగుబడి వస్తాయి. రసాయనాలకు బదులుగా ఘన జీవామృతం,ద్రవజీవమృతం వాడాలని అని తిప్పమ్మ తెలియజేశారు పొలం ఈ సమావేశంపరిటాల శివ రైతులు లలిత పావని వ్యవసాయ విస్తరణ అధికారి లలిత పావని రైతు సేవా కేంద్రం సిబ్బంది సువర్ణ రాధ స్థానిక నాయకులు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## గోరంట్లను కరవు మండలంగా ప్రకటించాలి



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని మండలం కూటమి పార్టీ నాయకులు గురువారం శ్రీ సత్య సాయి జిల్లా జాయింట్ కలెక్టరు అభిషేక్ కుమార్ ను కలసి వినతి పత్రం సమర్పించారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా ఖరీఫ్ సీజన్లో రైతులు వేసుకున్న వేరుశనగ, మొక్కజొన్న, తదితర పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, వ్యవసాయంపై రైతులు పెట్టిన పెట్టుబడులు కూడా గిట్టుబాటు కానీ పరిస్థితుల్లో రైతన్నలు ఉన్నారని జిల్లా జాయింట్ కలెక్టర్ కు ఇచ్చిన వినతి పత్రంలో వారు పేర్కొన్నారు. ఈ సంవత్సరం రైతులు వేసుకున్న వేరుశనగ పంట పూర్తిగా ఎండిపోయినతర్వాత రెండు, మూడు రోజుల క్రితం వర్షం వచ్చిందని దీనివలన పెద్దగా ప్రయోజనం లేదని వారు తెలిపారు. అతివృష్టి, అనావృష్టి కారణంగా ప్రతి ఏటా పంటలు దెబ్బతిని రైతులు, రైతు కూలీలుగా మారిపోయి వలస బాట పట్టారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. త్రాగునీరు,సాగునీరు లభించక రైతులు పీకల్లోతు కష్టాల్లో కూరుకొని పోయి ఉన్నారని వారు విన్నవించుకున్నారు. గోరంట్ల మండలంలోని రైతులను, రైతు కూలీలను దృష్టిలో ఉంచుకొని గోరంట్ల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి వలసలను నివారించి, న్యాయం చేయాలని వారు జాయింట్ కలెక్టర్ ను కోరారు ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు టిడిపి మండల కన్వీనర్ సోమశేఖర్, బాచన్నపల్లి బాలకృష్ణ చౌదరి, అజం తుల్లా కమ్మవారిపల్లి సుధాకర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బోర్ల అశ్వర్థరెడ్డి, నిమ్మల శ్రీధర్, రాఘవ నాయుడు, కమ్మవారిపల్లి వెంకటేష్, ఉత్తమ రెడ్డి, టిడిపి మాజీ మండల కన్వీనర్ సుబ్రహ్మణ్యం,, బొబ్బిలి రామమోహన్, ఎస్టీ సెల్ గంగాధర్ నాయక్, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పోరాటాలతో విశాఖ ఉక్కు పరిశ్రమను కాపాడుకుందాం



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ ఆపాలని ఈనెల 1వ తారీకు నుండి మూడు రోజులు పాటు విద్యార్థి సంఘాలు, కార్మిక సంఘాలు రైతు సంఘాల, ఆధ్వర్యంలో నిరసన దీక్షలు అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర జరుగుతున్నాయి. గురువారం రైతు సంఘాల సమన్వయ సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసన దీక్షలో ముందుగా లఖీంపూరీ కాల్పులఘటనలో మరణించిన రైతు కుటాంబాలకు నివాళులు అర్పించారు. ఈకార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల అనంతపురం జిల్లా సమితి కన్వీనర్ డి చిన్నప్ప యాదవ్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి( సిపిఐ) సి. మల్లికార్జున ,ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి (సిపిఎం) చంద్రశేఖర్ రెడ్డి జిల్లా రైతు కూలి సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్, జిల్లా రైతు కూలి సంఘంజిల్లా నాయకులు కృష్ణ పాల్గొన్నారు. మల్లికార్జున మాట్లాడుతూ విశాఖ ఉక్కు అనేది ఆత్మ బలిదానాలతో సాధించుకున్న పరిశ్రమ అన్నారు.విశాఖ ఉక్కును సెయిల్లో కలిపేంతవరకు పోరాటాలు కొనసాగిస్తామని, కూటమి ప్రభుత్వం కేంద్రంతో మాట్లాడి విశాఖ ఉక్కును పరిరక్షించాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతుసంఘము జిల్లాప్రధానకార్యదర్శి బాలరంగయ్య, విశాఖ ఉక్కు జిల్లా జాయింట్ కన్వీనర్ రైతుకూలిసంఘము జిల్లానాయకులు రాయుడు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి నాయకులు నాగేష్, వెంకటరాముడు, బండి వెంకటరాముడు, పండ్ల తోట రైతు సంఘం జిల్లాఉపాధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, రైతు సంఘం జిల్లా నాయకులు, రాముడు రాజశేఖర్ శెట్టి,రామంజి, శ్రీనివాసులు, మాధవరెడ్డి, మహిళా రైతులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్‌గా సాకే గోవిందు

పామిడి, మేజర్ న్యూస్ : గుంతకల్లు రెవెన్యూ డివిజన్ పరిధిలో ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ సాకే గోవిందును నియమించినట్లు ఆయన గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా తనను మానటరింగ్ సభ్యునిగా ఎంపిక చేసేందుకు కృషి చేసిన గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడుయాదవ్, టీడీపీ మండల ఇంఛార్జ్ గుమ్మనూరు ఈశ్వర్, టీడీపీ నాయకులు ఆర్ఆర్ రమేష్కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆర్ఆర్ రమేష్కు శాలువా కప్పి సత్కరించి తనపై నమ్మకం ఉంచినందుకు ఎస్సీ ఎస్టీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు



# నార్పల ప్రాథమిక వైద్యశాలలో ఇంజక్షన్ వికటించి వ్యక్తి మృతి..

- వైద్యశాల ముందు శవంతో ఆందోళనకు దిగిన బంధువులు, ఎమ్మార్పీఎస్, సీపీఐ నాయకులు.

- ఇంజక్షన్ వికటించలేదు అంటున్న వైద్య సిబ్బంది - ఆసుపత్రిలో పనిచేయని సిసి కెమెరాలు..

**బుక్కరాయసముద్రం (నార్పల ) మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక బెల్దర్ కాలనీకి చెందిన కుల్లాయప్ప (38) ఆరోగ్యం బాగా లేకపోవడంవల్ల అర్ధరాత్రి అశ్వస్వతకు గురి కావడంతో తెల్లవారు జామున 3 గంటల సమయంలో కుల్లాయప్ప కుటుంబ సభ్యులు నార్పల ప్రాథమిక వైద్యశాలకు పిలుచుకొని రావడం జరిగింది. ఆ సమయంలో వైద్యశాలలో వైద్య సిబ్బంది ఎవరు లేకపోవడం నైట్ డ్యూటీలో ఉన్న నర్సు(ఎఫ్ఎన్ఓ) భర్త ఇంజక్షన్ వేయడం వల్లనే కుల్లాయప్ప మరణించాడని కుల్లాయప్ప బంధువులు ఎమ్మార్పీఎస్ నాయకులు ఆరోపిస్తున్నారు... ఇంజక్షన్ నేనే వేసాను అంటున్న నైట్ డ్యూటీ నర్స్.... తాను రాత్రి డ్యూటీలో ఉన్నానని కుల్లాయప్పకు ఇంజక్షన్ తానే వేశానని తనకు ఆరోగ్యం బాగా లేకపోతే తన భర్త తోడుగా వచ్చాడని తన భర్త ఇంజక్షన్ చేయలేదని నర్సు అంటున్నారు లేదు నర్సు భర్తనే ఇంజక్షన్ చేశాడని మృతుని బంధువులు ఆరోపిస్తున్నారు. ఎవరు ఇంజక్షన్ వేశారు తెలుసుకోవడానికి పోలీసులు వైద్యశాలలోని సిసి కెమెరా ఫుటేజ్ లు పరిశీలన కోసం చూడగా ప్రాథమిక వైద్యశాలలో సీసీ కెమెరాలు ఉన్నప్పటికీ అవి పనిచేయడం లేదని వైద్య సిబ్బంది తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న శింగనమల సిఐ కౌలుట్లయ్య డాక్టర్ ప్రవీణ్ కుమార్ వైద్య సిబ్బందితో వివరాలు సేకరించి మృతుని భార్య దేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు..... వైద్య సిబ్బంది నిర్లక్ష్యంతో మరణించిన



నిరుపేద కుల్లాయప్ప కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకొని కుల్లాయప్ప మరణానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని కుల్లాయప్పకు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని ఆ పిల్లలను ప్రభుత్వమే రెసిడెన్షి యల్ పాఠశాలలో చదివించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పుల్లప్ప, సీపీఐ మండల కార్యదర్శి గంగాధర్ డిమాండ్ చేశార

ఈ ఘటనపై స్థానిక ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ స్పందించారు. బాధితులకు చరవాణి ద్వారా మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతుని కుటుంబానికి కూటం ప్రభుత్వం అండగా ఉంటుందని, ఈ ఘటనకు సంబంధించి నిర్లక్ష్యం వహించిన వారిపై తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



## నూతన బోరు మోటర్లు ప్రారంభించిన ఎమ్మెల్యే



కదిరి,మేజర్ న్యూస్ : మున్సిపల్ పరిధిలోని ఆరో వార్డు నందు కందికుంట నారాయణమ్మ కాలనీ లో నూతనంగా శ్రీ రామాలయం లో నూతన బోరు వేయించారు. గురువారం ఆలయంలో ని నూతన బోరు మోటర్ ను ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ స్విచ్ వేసి ప్రారంభించారు. ఆలయంలో భక్తుల సౌకర్యార్థం మోటారును ఏర్పాటు చేయడంపై ఎంఎల్ఏ హర్ష వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## వసుంధరమ్మ సేవలు ఎనలేనివి

- బదిలీ ఉద్యోగినికి ఘన సన్మానం



నల్లచెరువు, మేజర్ న్యూస్: పంచాయతి కార్యదర్శి వసుందరమ్మ సేవలు ఎనలేనీవని సర్పంచ్ పంచ రత్నమ్మ అన్నారు.మండల కేంద్రంలో కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న వసుందరమ్మ బదిలీ అయిన విషయం విధితిమే. సర్పంచ్ పంచరత్నమ్మ ఆధ్వ ర్యంలో గురువారం సచివాలయం 1 యందు సన్మాన కార్యక్రమం నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా ఎంపీడీఓ శకుంతల విచ్చేసారు. కార్యదర్శి వసుంధరకు పుష్పగుచ్ఛం అందించి పూల మాలలు వేసి. దుషాలవలు కప్పి ఘనంగా సన్మానించా రు. పలువరు మాట్లా డుతూ అందరిని ఆప్యాయంగా మాట్లాడుతూ పేదలు కష్టం అని వస్తే తన వంతుగా సహాయ సహకారాలు అందించారని, కరోనా సమయం లో సైతం పలువురు కు సేవా కార్యక్రమాలు అందించారని కొనియాడారు. కార్యదర్శి వసుంధర మాట్లాడుతూ ఇన్ని రోజులు వృత్తి పరంగా సహాకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పొలం పిలుస్తోంది కార్యక్రమం..

- హాజరైన మండల వ్యవసాయ శాఖ అధికారి తిమ్మప్ప

**మడకశిర,మేజర్ న్యూస్:** ప్రకృతి సాగులో పండే పంటలు ఆహారంగా తీసుకోవడం ద్వారా మెరుగైన ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చు అని మండల వ్యవసాయ అధికారి తిమ్మప్ప తెలిపారు. మండల పరిధిలోని వై బి హల్లి పంచాయతీ పరిధిలోని పత్తికుంట గ్రామం లో గురువారం పొలంపిలుస్తోంది కార్యక్రమం లో భాగంగా నరసయ్య గౌడ్ అనే రైతు సాగు చేస్తున్నప్రకృతి వ్యవసాయ పంటలను ఆయన పరిశీలించారు.కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ,రైతులు తప్పనిసరి ప్రధాన పంటలలో అంతర పంటలను వేసుకొవడం ద్వారా అధిక ఆదాయాన్ని పొందవచ్చు అని ఆయన తెలిపారు.అనంతరం డివిజన్ ఇంచార్జీ రమేష్ మాట్లాడుతూ,ప్రకృతి వ్యవసాయంలో పంటలు పండించడం ద్వారా పంట నాణ్యత,దిగుబడి పెంచవచ్చు నని ఆయన తెలిపారు..ప్రకృతి పద్ధతులు అయిన ఘన జీవామృతం ,ద్రవ జీవామృతం నీమాస్త్రం పద్ధతులు తయారీ విధానం, పిచికారి విధానాలను ఆయనకు రమేష్ వివరించారు..ఈ కార్యక్రమం లో వెంకటరామిరెడ్డి, ఏం టీ ఎల్ రంగయ్య,డివిజన్ ఇంచార్జీ రమేష్, పీఅర్ పి రమేష్,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రామాలింగప్ప, నారాయణ స్వామి, ఐసీ ఆర్ పిలు, రైతులు పాల్గొన్నారు.




జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు, కళ్యాణదుర్గం,
కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు
రూరల్, విడపనకల్లు, వజ్రకరూరు,
అమరాపురం, రొళ్ల, గుడిబండ, అగళి,
రాయదుర్గం రూరల్, బొమ్మనహాల్,
గుమ్మగట్ట, నార్పల

## శాంతియుత వాతావరణంలో దసరా పండుగ చేసుకోండి

- డీఎస్పీ మహేష్ విజ్ఞప్తి



**హిందూపురం మేజర్ న్యూస్:** విజయదశమి ని పురస్కరించుకుని దేవీ నవరాత్రులు గురువారం నుంచి ప్రారంభమయ్యాయ ని, మొదటి రోజు నుండి చివరి రోజు వరకు ప్రశాంత వాతావరణంలో పండుగ కార్యక్రమాలు చేసుకోవాలని హిందూపురం డీఎస్పీ మహేష్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దసరా పండుగ వేళ.. ఇంతకు మునుపు చేయనివారు కొత్తగా అమ్మవారి విగ్రహాలను ఏర్పాటు చేయాలని కొందరు భావిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అయితే ఎక్కడ, ఏ ప్రాంతంలోనూ కొత్తగా అమ్మవారి విగ్రహాల ఏర్పాటుకు పోలీస్ శాఖ ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని ప్రకటించారు.గత ఏడాది ఎలాగైతే కార్యక్రమాలు నిర్వహించుకుంటూ వస్తున్నారో..ఇప్పుడు కూడా అదే పద్ధతిని కొనసాగించాలని ప్రజలను కోరారు. శాంతియుత వాతావరణంలో దేవీ నవరాత్రులను విజయవంతంగా చేసుకోవాలని కోరారు. పోలీస్ 30 యాక్ట్ అమలులో ఉందని, వీటిని ఎవరూ అతిక్రమించొద్దని కోరారు. పోలీసులకు అందరూ సహకరించాలని డీఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

## – ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం , కౌలు రైతు సంఘాలుగా డిమాండ్



తాడిపత్రి మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం , కౌలు రైతు సంఘాలు పుట్లూరు మండల తహశీల్దార్ కి వినతి పత్రం గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీటి రామాంజనేయులు మరియు రైతు సంఘం మండల కార్యదర్శి యస్.గోపాల్ యాదవ్, మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మేము అదికారంలోకి రాగానే రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతి రైతుకు 20వేల రూపాయలు పెట్టుబడి సహాయం కింద ఇస్తామని హామీ ఇవ్వడం జరిగినది కానీ ఆ హామీ ఇంతవరకు నెరవేర్చలేదు అన్నారు. ఇప్పటికైనా రైతులకు పంటలు సాగు చేసుకునే సమయం కాబట్టి ప్రతి రైతుకు కూడా అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 20వేలు రూపాయలు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రబీ సీజన్లో మండలంలో నల్ల రేగడి భూములు ఎక్కువ ఉన్నందున రైతులందరూ పప్పు సెనగ పంట పైన ఆధారపడి ఎదురుచూస్తున్న సమయం ఇది ఈ సమయంలో ప్రభుత్వం కూడా రైతులకు 60 శాతం సబ్సిడీతో పప్పు సెనగ విత్తనాలు పంపిణీ చేయాలని అదేవిధంగా ఖరీఫ్ సీజన్లో మండలంలో సాగు చేసినటువంటి పంటలకు ఈక్రాఫ్ చేయవలసిన కొంతమంది రైతులు మిగిలి ఉన్నట్లు తెలిపారు. మరో పది రోజులు వరకు గడువు ఇవ్వాలని అగ్రికల్చర్ అధికారులు వెంటనే ఈ క్రాప్ పూర్తి చేయాలని కోరారు. రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన చేయడానికి సిద్ధమవుతామని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మరియు కౌలు రైతు సంఘం తరపున తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల ఉపాధ్యక్షుడు చిన్ని కృష్ణుడు గౌరవాధ్యక్షుడు టి బాల గురయ్యా మండల నాయకులు ఎన్ గోపాలకృష్ణ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ. చిన్న కుల్లాయప్ప, మండల నాయకులు నాగ మునేంద్ర, ఓబుల్ రెడ్డి, అంకిరెడ్డి వీరయ్య, నాగ పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న యువకుడికి సహాయం...



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనారోగ్యంతో బాధపడుతున్న రాయదుర్గం ప్రాంతానికి చెందిన మల్లికార్జున అనే యువకుడికి అనంతపురం ప్రభుత్వాసుపత్రిలో నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, స్వధర్మ సేవా ట్రస్ట్ సంయుక్తంగా నిర్వాహకులు నిర్మలమురళి సహాయం అందించారు. రాయదుర్గం ప్రాంతానికి చెందిన మల్లికార్జున అనే యువకుడు కడుపునొప్పి కారణంగా అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో ఆపరేషన్ చేయించుకున్నాడు. కుటుంబ పరిస్థితులు అంతంత మాత్రమే ఉండటంతో ఆర్థిక సహాయం కోసం ఎదురు చూశాడు. ఈ నేపథ్యంలో స్వధర్మ సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు కలుగోడు మనోజ్ కుమార్ పదివేల ఆర్థిక సహాయం అందజేశారు. నెల రోజులపాటు ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వెళ్తున్న సమయంలో నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్పర్సన్ శ్రీమతి డాక్టర్. ఎస్. నిర్మలమురళి రెండు నెలలకు సరిపడా 34 రకాల వస్తువులతో పాటు ఒక బియ్యం ప్యాకెట్ ను అందించారు. ఈ కార్యక్రమానికి ట్రస్ట్ సభ్యులు మా అన్నయ్య పురుషోత్తమ రెడ్డి, వారి సతీమణి పద్మావతి పెళ్లిరోజును పురస్కరిం చుకొని సహకారం అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ అవసరంలోనూ ఆపదలోనూ ఉన్న ప్రతి ఒక్కరికి సహాయం చేయడానికి మరికొంతమంది ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సాయిపవన్, మురళీకృష్ణ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పసుపు కుంకుమ అమ్మవారి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం అశోక్ నగర్ శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయంలో పసుపు కుంకుమ అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ గావించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు అంబటి ఫణిరాజ్, బద్రి కిషోర్ జగన్నాథ్ ప్రకాష్ పాల్గొన్నారు.



# వన్యప్రాణి వారోత్సవాలు..



కదిరి, మేజర్ న్యూస్ : వన్యప్రాణి వారోత్సవాలను పురస్కరిం చుకొని గురువారం పట్టణ సమీపంలోని అనంతపురం రోడ్డులో ఉన్న బ్లూమూన్ స్కూల్ నందు విద్యార్థులకు " వన్య ప్రాణులు – సంరక్షణ" అనే అంశంపై మీద వ్యాసరచన పోటీలు, గ్రూప్ డిస్కషన్ నిర్వహించి గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అటవీశాఖ అధికారులు అందజేశారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గుర్రప్ప మాట్లాడుతూ ప్రపం చంలో ప్రతి ప్రాణికి జీవించే హుక్కు ఉన్నదని, అలాగే వన్యప్రాణులకు కూడా జీవించే హక్కు ఉన్నదని, వాటిని కాపాడవలసిన బాధ్యత మనందరి మీద ఉన్నదని విద్యార్థుల నుద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమం లో డిప్యూ టీ రేంజ్ ఆఫీసర్ యమ్. రామచంద్ర నాయక్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు జి.రామ చంద్రారెడ్డి, డి.దామోదర్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

# కమ్యూనిస్టు ముసుగులో లక్ష్మీనారాయణ అక్రమాలు..

## – చర్యలు తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర అధ్యక్షుడు కి బాధితులు లేఖ



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** కమ్యూనిస్టుల ముసుగులో సిపిఎం పార్టీకి చెందిన లక్ష్మీనారాయణ అక్రమాలకు పాల్పడటమే కాకుండా తమపై దౌర్జన్యం చేస్తున్నాడని బాధితులు కర్నాటి ప్రవళిక, కర్నాటి విజయ్ కుమార్ వాపోయారు. తమపై దాడికి నిర్మించిన అతనిపై చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడ కి లేఖ రాసినట్లు వారు తెలిపారు. ఆగస్టు 30వ తేదీన దళితులైన తమపైన లక్ష్మీనారాయణ తో పాటు అతని అనుచరులు దాడి చేయడం జరిగిందని, ఇంటిపై పదుల సంఖ్యలో వచ్చి విచక్షణారహితంగా దాడి చేశారని రాప్తాడు పోలీస్ స్టేషన్లో అతనిపై కేసు కూడా నమోదు చేశామని తెలిపారు. కమ్యూనిస్టు పార్టీలు పేదలకు అండగా ఉంటాయని తాము విశ్వసిస్తామని, అలాంటి పార్టీలో ఉండి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ భూ కబ్జాలకు పాల్పడుతు న్నారని, సామాన్యులపై దౌర్జన్యం చేస్తున్న ఇలాంటి వారిపై సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ చర్యలు తీసుకోవాలని బాధితుడు విజయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

# భరతమాత అలంకరణలో అమ్మవారు..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం శివ బాలయోగి మహారాజ్ ఆశ్రమం అనంతేశ్వర స్వామి దేవాలయంలో అమ్మవారు దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా గురువారం భక్తులకు భరతమాత రూపంలో దర్శన భాగ్యం కల్పించారు. ఉదయం మండల పూజ, గంగపూజ, కలశ స్థాపన, నవగ్రహ పూజ, సమస్త దేవతల ఆరాధన పూర్వక విశేషంగా అనంతేశ్వరి, అనంతేశ్వరుల మూల విగ్రహాలకు పంచామృతాభిషేకం, ఏకవార రుద్రాభిషేకం, పంచసూత్రాభిషేకం, కుంకుమార్చన పుష్పార్చన భక్తుల స్వహస్తాలతో నిర్వహించారు. మహా మంగళ హారతి అనంతరం తీర్థప్రసాదాలు వితరణ గావించారు. కార్యక్రమంలో ఆలయ ప్రెసిడెంట్ జూటూరు అరవింద్, వైస్ ప్రెసిడెంట్ రత్నగిరి దేవరాజు, కార్యదర్శి కలవల మల్లికార్జున, ప్రసాద్ లక్ష్మీనారాయణ మహేష్ సుబ్బారావు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామ సభలు




**నల్లచెరువు, మేజర్ న్యూస్:** మహాత్మా గాంధీ జయంతిని పురష్క రించుకొని మండల వ్యాప్తంగా ఉన్న అన్ని సచివాలయాలలో సర్పంచ్ లు కార్యద ర్శిలు సమక్షంలో గ్రామ సభలు నిర్వహించారు. 2025-26 సంవత్సరం ఉపాధిహా మీపనులు గుర్తింపు, పంచాయతి అభివృద్ధి, ప్రణాళిక తయారీ, ప్రజలు నుండి అవసరం అయినా సలహాలు, సూచనలు సేకరిం చారు. కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిలుపుదల చేయాల్సిందే

## బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు భాస్కర్‌బాబు డిమాండ్..

## – నిరసన దీక్షకు సంఘీభావం

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ నిలుపుదల చేయాల్సిందేనని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వీబీ భాస్కర్‌బాబు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థి, యువజన, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదురుగా చేపట్టిన నిరసన దీక్షకు బీసీ సంక్షేమ సంఘం నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు భాస్కర్‌బాబు మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తమ ప్రభుత్వం వస్తే వెంటనే విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణను అడ్డుకుంటామని పలు సందర్భాల్లో హామీనిచ్చారని గుర్తు చేశారు. అయితే కూటమి ప్రభుత్వం వచ్చి నాలుగు నెలలు కావస్తున్నా.. ఇంత వరకు విశాఖ ఉక్కు ప్రైవేటీకరణపై వ్యతిరేకించకుండా కనీసం దాని గురించి ఎలాంటి ప్రకటన చేయకుండా కాలయాపన చేయడం సరికాదన్నారు. తద్వారా వేల మంది కార్మిక కుటుంబాలు రోడ్డునపడే అవకాశం ఉందన్నారు. వారి పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారవుతున్నా నీమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం తగదన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఓట్ల కోసం ఒకలా.. అధికారంలో వచ్చిన తర్వాత మరోలా మాట్లాడితే ప్రజలు చూస్తూ ఊరుకోరన్నారు. ప్రజల పక్షాన నిలబడిన పార్టీలకే మనుగడ ఉంటుందన్న విషయం నాయకులు గుర్తించుకోవాలన్నారు. ఇప్పటికైనా జనసేన, టీడీపీ ప్రజాప్రతినిధులు విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ విషయం గురించి కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణకు బీసీ సంక్షేమ సంఘం పూర్తిగా వ్యతిరేకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర గౌడ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి డీకే రామలింగం, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు కేశవ కుమార్,యువజన విభాగ అధ్యక్షులు మనోజ్ కుమార్ తోపాటు వామపక్ష నాయకులు, అనుబంధ నాయకులు, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.





## భక్తులతో కిక్కిరిసిన పాతూరు కొత్తూరు అమ్మవారి శాలలు..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా పాతూరు కొత్తూరు అమ్మవారి శాలలో భక్తులతో కిక్కిరిశాయి. పాతూరు అమ్మవారి శాలలో వారాహి దేవి రూపంలో ను, కొత్తూరు అమ్మవారి శాలలో కాశీ విశాలాక్షి, అన్నపూర్ణ, శివుడు మధుర మీనాక్షి అలంకరణలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. మహా మంగళ హారతి అనంతరం తీర్థ ప్రసాద వినియోగం గావించారు.

